## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 59 | శనివారం, సెప్టెంబరు 28, 2024 | ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### పెట్టుబడులకు స్వర్గధామం

# హైదరాబాద్

### మైన్స్ ఎక్స్‌పో-2024 సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: ఐటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, వస్తు సేవల ఉత్పత్తి రంగాల్లో పురోగమిస్తున్న తెలంగాణ..అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ అయిన హైదరాబాద్‌కు పెట్టుబడులతో తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరుగుతున్న మైన్స్ ఎక్స్‌పో- 2024 సదస్సులో గురువారం ఆయన ప్రముఖ అమెరికన్ కంపెనీలతో సమావేశమయ్యారు. భారత ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్‌ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని, తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్‌గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో)



## పర్యాటక ప్రాంతాలుగా

# తీర్చిదిద్దుతాం

### మూసీ పరీవాహకంలోని చారిత్రక భవనాలపై సీఎం రేవంత్

### హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే ప్రతి కట్టడాన్ని పరిరక్షిస్తామని వెల్లడి

హైదరాబాద్: మూసీనది పరీవాహక ప్రాంతంలో చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకురావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళుతోందని తెలిపారు. హైదరాబాద్‌లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ)తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసనమండలి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీహాలుకు చారిత్రక ప్రాధాన్యం ఉందని, ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్‌లో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందన్నారు. జూబ్లీహాలును కూడా దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. హైకోర్టు భవనం, హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి కట్టడాలను కూడా పరిరక్షిస్తామని, ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయిప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**పురాతన మెట్ల బావులను దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు**

నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. ఈ మేరకు సీఎం రేవంత్‌కు వారు ఒప్పందపత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయిలైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత

(మిగతా 2వ పేజీలో)



## మంత్రి పొంగులేటి ఇంట్లో

# ఈడీ సోదాలు

### ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు...

### 15 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు

హైదరాబాద్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లు, వ్యాపార సంస్థలకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బృందాలు సోదా లు జరిపాయి. ఢిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికారుల ప్రత్యేక బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నట్టు తెలిసింది. శుక్రవారం ఉదయం 5:30 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి ఇంటితో పాటు కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లు, పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయాల్లోనూ సోదాలు కొనసాగాయి. ఏకకాలంలో మొత్తం 15 ఈడీ అధికారుల బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. విదేశాల నుంచి ఖరీదైన వాచీల కొనుగోలుకు సంబంధించిన ఆరోపణలపై

(మిగతా 2వ పేజీలో)

## సాకులు వెతుక్కుని జగనే తిరుమల వెళ్లకపోతే

# మేమేం చేస్తాం: చంద్రబాబు

### ఆయనకు నోటీసులిస్తే చూపించమనండి

### అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెడతారా?

### డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే మానేశారు

### నాడు ఇవ్వలేదు కాబట్టి నేడు ఇవ్వననడం పద్ధతా?


### ఒకసారి ధిక్కరించామని మళ్లీ మళ్లీ చేస్తారా?

### సంప్రదాయాలను ఎవరైనా పాటించాల్సిందే పాటించనంటూ రౌడీయిజం చేస్తారా?

### నెయ్యిలో కల్తీ నిజమని ల్యాబ్ తేల్చింది

### దానిని మేం బయటపెట్టకుండా.. వేరే విధంగా బయటకు వస్తే పరిస్థితేంటి?

### దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా: సీఎం



అమరావతి, సెప్టెంబరు 27 : తిరుమల వెళ్లవద్దని మాజీ సీఎం జగన్‌కు తామెవరం చెప్పలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయనే సాకులు వెతుక్కుని వెళ్లకపోతే తామేం చేస్తామని ప్రశ్నించారు. తాను ఆగిపోయి ఆ నెపం మరొకరి మీద వేయాలని చూస్తే మౌనంగా వింటూ ఉండలేమని స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తిరుమల పర్యటనకు సంబంధించి జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'స్వామిపై భక్తి ఉన్నవారు ఎవరైనా తిరుమలకు వెళ్లవచ్చు. వేరే మతాల వారు వెళ్లాలనుకుంటే అక్కడి ఆచార సంప్రదాయాలు పాటిస్తూ నిశ్చింతగా వెళ్లిరావచ్చు. జగన్‌ను తిరుమల పోవద్దని ఎవరూ చెప్పలేదు. ర్యాలీలు, ప్రదర్శనలు మాత్రం వద్దని చెప్పారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయాలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇటువంటి సమయంలో వేల మందితో ర్యాలీలు చేస్తామని అక్కడ స్థానికంగా ఉన్న నాయకులు ప్రకటనలు ఇచ్చారు. అటువంటివి జరగకుండా స్థానికంగా పోలీసు యాక్టు 30 విధించి ర్యాలీలు, ప్రదర్శనలు చేయవద్దని ఆదేశాలిచ్చారు. జగన్‌కు వ్యక్తిగతంగా ఏ నోటీసూ ఇవ్వలేదు. తిరుపతిలో ఉన్న ఆయన పార్టీ నేతలకు మాత్రమే ర్యాలీలు చేయవద్దని నోటీసులిచ్చారు. ఆయనకు ఇచ్చి ఉంటే చూపించమనండి. అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం సరికాదు. తిరుమల హిందువులకు పెద్ద పుణ్యక్షేత్రం. జీవితంలో ఒక్కసారైనా స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకోవాలన్నది అనేక మంది కోరిక. ఆ ఆలయంలో కొన్ని ఆచార సంప్రదాయాలు ఉన్నప్పుడు దానిని పాటించడం సందర్శించేవారు పాటించాల్సిన కనీస ధర్మం. తిరుమల పవిత్రతను అందరూ కాపాడాలి. ఆగమ పద్ధతులు, ఆలయ సంప్రదాయాలు పాటించకపోతే భక్తులు బాధపడతారు. ఇంతకు ముందు కూడా డిక్లరేషన్ ఇవ్వకుండా వెళ్లాను కాబట్టి మళ్లీ వెళ్తాననడం ఏం పద్ధతి? ఒకసారి ధిక్కరించారు కాబట్టి మళ్లీ మళ్లీ ధిక్కరిస్తారా? చట్టాలను మనమే గౌరవించకపోతే ఇక ప్రజలు ఎందుకు గౌరవించాలి? ఏ సంప్రదాయాలూ పాటించేది లేదని రౌడీయిజం చేస్తారా? జమ్మూకశ్మీరు ముఖ్యమంత్రి కూడా ఈ ఆలయంలో డిక్లరేషన్ ఇచ్చి స్వామివారి సందర్శనకు

(మిగతా 2వ పేజీలో)

## ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?

మనం ఎలాంటి దేశంలో నివసిస్తున్నాం?
ఆలయంలో ప్రవేశించే వ్యక్తి తన మతమేంటో చెప్పాలా? ఇదేం దేశం..

ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?

దర్శనానికి వెళ్తే డిక్లరేషన్ అడుగుతారా!?..
ఎలాంటి లౌకిక వాదమిది?

నాలుగ్గోడల మధ్య బైబిల్ చదువుతా..
బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తా

మాజీ సీఎంనైన నన్నే మతమడిగితే
సామాన్యులు, ఎస్సీ, ఎస్టీల పరిస్థితేంటి?

నా మతం మానవత్వం అని రాసుకోండి..
లడ్డూపై బాబువన్నీ అబద్ధాలే!

దానిని డైవర్ట్ చేయడానికే 'డిక్లరేషన్'..
తిరుమలలో కల్తీ నెయ్యి వాడలేదు: జగన్





2లో

## జగన్ డిక్లరేషన్ సంగతి టీటీడీ చూసుకుంటుంది: పవన్

ఈరోజు తిరుమలకు వెళుతున్న జగన్

డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించుకోవాలంటున్న హిందూ సంఘాలు

అన్యమతాల గురించి మాట్లాడొద్దని జనసైనికులకు పవన్ సూచన




2లో

## లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి

సీజేఐకి షర్మిల లేఖ అధికార, ప్రతిపక్ష పార్టీల శైలి మత ఘర్షణలకు ఆజ్యం పోసేలా ఉందని మండిపాటు

# సాకులు వెతుక్కుని జగనే తిరుమల వెళ్లకపోతే మేమేం చేస్తాం: చంద్రబాబు

వెళ్లారు. మరి వీళ్లకు ఏమిటి ఇబ్బంది' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు.



**మతాన్ని గౌరవించినట్లే సంప్రదాయాలు గౌరవించండి..**

తాను బయటకు వెళ్తే హిందూ మతాన్ని గౌరవిస్తానని జగన్ చెప్పడం సంతోషమని, కాని అదే సమయంలో మతాన్ని గౌరవించినట్లే ఆలయ ఆచార వ్యవహారాలను కూడా ఆయన గౌరవించాలని చంద్రబాబు సూచించారు. 'తాను ఇంట్లో బైబిల్ చదువుతానని జగన్ అంగీకరించారు. తానే చెప్పారు. దానిని దాచుకోవడం ఎందుకు? బహిరంగంగానే చదువుకోండి. అదేమీ తప్పు కాదు. నేను హిందువును. పూజలు చేస్తాను. చర్చికి లేదా మసీదుకు వెళ్లినప్పుడు అక్కడ ఏ సంప్రదాయం, ఆచారం ఉంటే దానిని పాటిస్తాను. మీరూ అలాగే ఉండండి. ఒక అబద్ధాన్ని పదేపదే చెబుతారు. దానిని తమ పత్రికలో, టీవీలో, బ్లూ మీడియాలో పదేపదే ప్రచారం చేస్తారు. తిరుమలకు వచ్చే నెయ్యిలో కల్తీ జరగలేదని ఈవో చెప్పారని ఒక అబద్ధాన్ని ఇదే మాదిరిగా ప్రచారం చేస్తున్నారు. కల్తీ జరిగిందని ఈవో బహిరంగంగా చెప్పినా ఆ ప్రచారం మానలేదు. కల్తీ నెయ్యి అసలు వాడనే లేదని మరో ప్రచారం చేశారు. ఏఆర్ ఫుడ్స్ అనే కంపెనీ నుంచి 8 ట్యాంకర్ల నెయ్యి వచ్చింది. అందులో నాలుగు ట్యాంకర్లు వాడారు. అనుమానం వచ్చి మరో నాలుగు ట్యాంకర్ల నెయ్యి వాడకుండా నిలిపివేసి వాటి నుంచి శాంపిల్స్ తీసి గుజరాత్‌లో ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపారు. కల్తీ జరిగిందని అందులో వచ్చింది. మేం దానిని బయటపెట్టకపోతే.. అది మరో రకంగా బయటకు వస్తే మేం తప్పు చేసినట్లు కాదా! దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా? తెలిసో తెలియక జరిగిన తప్పుల నుంచి కాపాడాలని ఆగస్టులో తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మళ్లీ సంప్రోక్షణ చేశారు. ఇవన్నీ ఈవో చేయించారు. కల్తీ జరగకపోతే ఇవన్నీ ఎందుకు చేయిస్తారు? తప్పు నేను చేశానని ఎదురుదాడి చేస్తున్నారు. నెయ్యి కొనుగోలుకు ఉన్న టెండర్ నిబంధనలు ఎవరు మార్చారు? రేటు తక్కువకు వస్తోందని ఎడాపెడా కొనుగోలు చేసింది ఎవరు? అన్నప్రసాద ం నాణ్యత బాగోలేదని భక్తులు ఎంతోకాలంగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకుండా ఉన్నది ఎవరు? ఒక్క తిరుమలలోనే కాదు... అన్ని ఆలయాల్లో ఇలాగే చేశారు. అన్నీ ప్రక్షాళన చేస్తున్నాం. ఇప్పుడు ఇన్ని నీతి కబుర్లు చెబుతున్నారు.. రామతీర్థంలో రాముడి తల నరికింది ఎవరో తేల్చారా? అంతర్వేది ఆలయ రథం తగలబెట్టిన వాళ్లు, కనకదుర్గ ఆలయంలో వెండి సింహాలు ఎత్తుకెళ్లిన వాళ్లపై చర్యలు తీసుకున్నారా? ఇటీవల అనంతపురం జిల్లాలో ర?థాన్ని తగులబెడితే మేం వెంటనే నిందితులను పట్టుకున్నాం. వైసీపీకి చెందిన ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి ఆ పని చేశాడు. మేం ఇవన్నీ మాట్లాడకుండా మౌనంగా ఉండాలా' అని ఆయన ప్రశ్నించారు.

**డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే వెళ్లలేదు**

శ్రీవారి ఆలయంలో అక్కడి నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే జగన్ వెళ్లలేదనిపిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఆయనకు విశ్వసనీయత లేదు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుతుంటారు. దళితులను ఆలయం లోపలికి రానివ్వడం లేదని అంటున్నారు. దళితులను ఎవరు ఆపారు.. ఎక్కడ ఆపారు? ప్రసాదంలో కల్తీపై భక్తులు మనోవేదన చెందుతుంటే జగన్‌కు ఏ పట్టింపూ లేదు. కల్తీ నెయ్యి వాడలేదని ఒక మాటతో దులుపుకొని పోవాలని చూస్తున్నారు. వాడారన్నది స్పష్టం. అది కల్తీ అని పరీక్షలో తేలింది. గతంలో అసలు పరీక్షలే చేయలేదు. కల్తీ కనుక్కోవడానికి అవసరమైన ల్యాబ్ తిరుమలలో అసలు లేనే లేదు. ఇప్పుడు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ల్యాబ్ పెడుతున్నాం. మళ్లీ అపవిత్ర కార్యక్రమాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాం. ఏ మతానికి చెందిన ఆలయం లేదా ప్రార్థనా మందిరంలో ఆ మతానికి చెందిన వారే పనిచేసేలా చట్టం కూడా తెస్తున్నాం. తిరుమలను మరింత పవిత్రంగా తీర్చిదిద్దడానికి త్వరలో కొందరు మేధావులు, పండితులతో సమావేశాన్ని నిర్వహించబోతున్నాం' అని వెల్లడించారు. పందికొవ్వు బంగారమంటూ వైసీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఇష్టానుసారం మాట్లాడితే జగన్ దానిని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. లౌకిక దేశంలో ఇటువంటి డిక్లరేషన్ నిబంధనలు ఉండకూడదన్న జగన్ వాదనను ఆయన తిప్పికొట్టారు. 'దేశంలో మత సామరస్యం కాపాడడానికి మనం లౌకిక విధానాలు పాటిస్తున్నాం. ఆ పేరుతో మనోభావాలు దెబ్బతీయడానికి కాదు. నేను హిందువునే అయినా ఏదైనా ఆలయంలో ఉన్న ఆచార సంప్రదాయాలను పాటించడం ఇష్టం లేకపోతే అక్కడకు పోను. ముఖ్యమంత్రి కూడా అలాగే ఉండాలి. ముఖ్యమంత్రి అందరి కంటే మొదట చట్టాలను గౌరవించాలి. రాజ్యాంగాన్ని, చట్టాలను పాటిస్తానని ఆ పదవిలో చేరే ముందు ప్రమాణం చేస్తారు. ఆ ప్రమాణాన్ని జగన్ ఉల్లంఘించారు. తన తప్పును టీటీడీ సభ్యులపై తోయడం సరికాదు. రాజ్యాంగాన్ని, ఆలయ సంప్రదాయాలను పాటించవద్దని బీజేపీ, ఇతర పార్టీలు ఆయనకు ఏమైనా పర్మిషన్స్ ఇచ్చాయా? జంబో బోర్డు వేయడం తప్పు. ఆలయాన్ని పైరవీలకు వాడుకోవడం తప్పు. సీనియర్ ఐఎఎసలను ఈవోగా వేయకుండా తనకు కావలసిన వారిని ఎక్కడి నుంచో తెచ్చిపెట్టుకోవడం మరో తప్పు. తప్పులు ఎవరు చేసినా శిక్షలు తప్పవు. మేం ప్రక్షాళన కోసమే శ్యామలరావును ఈవోగా వేశాం. విజిలెన్స్ విచారణ వేశాం. ఇప్పుడు సిట్ వేశాం. తప్పులు జరిగి ఉంటే హుందాగా అంగీకరించి విచారం వ్యక్తం చేస్తే అదొక పద్ధతి. ఎదురుదాడి చేయడం సరికాదు. డిక్లరేషన్ ఇవ్వాలన్నది చట్టం. ఆ చట్టం లేదని ఆయన అనడం లేదు. తనను గతంలో అడగలేదని వాదిస్తున్నారు. ఇప్పుడు అడుగుతున్నప్పుడు దానిని పాటించాలి. అందులో వివాదం ఎందుకు? మీరు క్రైస్తవ మతం పాటిస్తున్నామని బహిరంగంగా ఒప్పుకొన్నప్పుడు ఇక్కడ డిక్లరేషన్ పాటించండి. దానిని వివాదం చేయడం సరికాదు' అని అన్నారు. డిక్లరేషన్‌కు సంబంధించిన చట్టాన్ని తీసేయలేదని, అది కొనసాగుతూనే ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం?

**నా మతం మానవత్వం అని రాసుకోండి.. లడ్డూపై బాబువన్నీ అబద్ధాలే!**

**దానిని డైవర్ట్ చేయడానికే 'డిక్లరేషన్'.. తిరుమలలో కల్తీ నెయ్యి వాడలేదు: జగన్**



అమరావతి/తిరుపతి, సెప్టెంబరు 27 : 'మనం ఎలాంటి దేశంలో నివసిస్తున్నాం? ఆలయంలో ప్రవేశించే వ్యక్తి తన మతమేంటో చెప్పాలా? ఇదేం దేశం.. ఇదేం హిందూయిజం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. లడ్డూ ప్రసాదంపై వివాదం నేపథ్యంలో ఆకస్మికంగా తిరుమల యాత్ర తలపెట్టిన ఆయన.. అంతే ఆకస్మికంగా రద్దుచేసుకున్నారు. ఆ తర్వాత తాడేపల్లి ప్యాలెసలో ఎంపిక చేసిన మీడియాతో మాట్లాడారు. శ్రీవారి దర్శనానికి వెళ్లాలంటే డిక్లరేషన్ ఇవ్వాలని తనను డిమాండ్ చేయడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. 'ఎలాంటి లౌకికవాదంలో, ఎలాంటి లౌకికదేశంలో మనం నివసిస్తున్నాం. ఇదెక్కడి హిందూత్వం.. ఇదేం హిందూయిజం' అని ప్రశ్నించారు. నాలుగ్గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని స్పష్టం చేశారు. బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తానని.. పార్శీ, సిక్కు మతాలనూ గౌరవిస్తానని చెప్పారు. తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకుంటానంటే తన మతమేమిటని అడుగుతారా అని మండిపడ్డారు. తన మతం మానవత్వమని.. డిక్లరేషన్‌లో రాసుకోవాలంటూ టీటీడీకి సూచించారు. దేవాలయానికి వెళ్తే మతమేమిటని అడుగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికి వెళ్తే మతమేంటో చెప్పాలనడమే హిందూత్వమా అని ప్రశ్నించారు. తాను ఎప్పటినుంచో వెంకన్న దర్శనానికి వెళ్తున్నానని.. ఏనాడూ కోరని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు అడుగుతున్నారని అడిగారు. హిందూత్వకు టార్చ్ బేరర్లమని చెప్పుకొనే బీజేపీ.. దేవాలయాలకు వెళ్తే..

మతాన్ని అడుగుతుంటే సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడకపోయినా.. వాడినట్లుగా అబద్ధాలు చెబుతుంటే చంద్రబాబును ఆ పార్టీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తనలాంటివాడినే డిక్లరేషన్ అడుగుతుంటే.. సామాన్యులు, ఎస్సీ, ఎస్టీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఐదేళ్లపాటు వెంకన్నకు వస్త్రాలు సమర్పించానన్నారు. దేవాలయానికి వెళ్తే మత ప్రస్తావనతో అడ్డుకోవడం దేశంలో ఎక్కడా ఉండదని చెప్పారు. తన తిరుమల పర్యటనకు అనుమతి లేదంటూ వైసీపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నేతలకు పోలీసులు నోటీసులివ్వడం ఏమిటని మండిపడ్డారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని తేలిపోవడంతో.. దానిని డైవర్ట్ చేయడానికే డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారని చెప్పారు. జంతువుల కొవ్వుతో తిరుమల లడ్డూ తయారుచేశారంటూ ఆయన చెబుతున్నవి అబద్ధాలేనని తాను నిరూపిస్తానన్నారు. టీడీపీ హయాంతోపాటు తన హయాంలోనూ నెయ్యి కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకాలూ జరుగలేదని చెప్పారు. ప్రసాదం తయారీ కోసం కొనుగోలు చేసే నెయ్యి నాణ్యతను పరిశీలించేందుకు మూడంచెల పరీక్షలు ఉంటాయన్నారు. కల్తీ ఉంటే.. వెంటనే లారీని వెనక్కు పంపేస్తారని తెలిపారు. జూలైలో వచ్చిన 4 లారీలను వెనక్కి పంపారన్నారు. తిరస్కరించిన నెయ్యిని వాడనప్పుడు.. ప్రసాదంలో జంతువుల కొవ్వు ఎలా కలుస్తుందని ప్రశ్నించారు. నిర్ణీత స్థాయిలో నెయ్యి నాణ్యత లేకపోవడానికి కారణాలను లేబొరేటరీ వెల్లడించిందని అన్నారు.

## నీట్ కౌన్సెలింగ్‌కు అర్హులందరినీ అనుమతించాలి

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వారికే కౌన్సెలింగ్ సరికాదు**

**విద్యార్థులకు న్యాయం చేయండి**

**స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 : స్థానికత వ్యవహారంలో అర్హులందరినీ నీట్ కౌన్సెలింగ్‌కు అనుతించాలని.. కేవలం హైకోర్టును ఆశ్రయించినవారినే కౌన్సెలింగ్‌కు అనుమతించడం సరికాదని.. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై గత తీర్పును సవరించి అర్హులైన విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కోరారు. వైద్య విద్య ప్రవేశాల్లో స్థానికతకు సంబంధించి తెలంగాణ సర్కారు జీవో నంబర్ 33 తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. నీట్‌కు ముందు నాలుగు సంవత్సరాలు స్థానికంగా చదవాలని ఆ జీవోలోని నిబంధన 3 (ఏ)లో స్పష్టం చేసింది. దీనిని సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కల్లూరి నాగ నరసింహ అభిరామ్, మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనల అనంతరం.. హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం సెప్టెంబర్ 5న తీర్పు చెప్పింది. ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలేవీ రూపొందించలేదని తీర్పులో అభిప్రాయపడిన ధర్మాసనం.. తొలుత మార్గదర్శకాలు, నిబంధనలను రూపొందించాలని స్పష్టం చేసింది. వాటి మేరకు ప్రతి విద్యార్థికీ స్థానిక కోటా వర్తింపజేయాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్‌పై.. సీజేఐ జస్టిస్క్ చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కిందటి శుక్రవారం విచారణ చేపట్టింది. ఒకసారి మినహాయింపు కింద హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడంతో.. ఆ విషయాన్ని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీనితో హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు అవకాశం కల్పించడంతోపాటు హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

## జగన్ డిక్లరేషన్ సంగతి టీటీడీ చూసుకుంటుంది: పవన్ కల్యాణ్

**ఈరోజు తిరుమలకు వెళుతున్న జగన్**

**డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించుకోవాలంటున్న హిందూ సంఘాలు**

**అన్యమతాల గురించి మాట్లాడొద్దని జనసైనికులకు పవన్ సూచన**



వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటన ఏపీలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారనే వివాదం పూర్తిగా ముదిరిన వేళ ఆయన తిరుమలకు వెళుతున్నారు. జగన్ తిరుమల పర్యటనను హిందూ సంఘాలు, ధార్మిక సంస్థలు, బీజేపీ, వీహెచ్ పీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. క్రైస్తవుడైన జగన్... హిందూమతంపై, వేంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందనే డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. జగన్ ను అలిపిరి వద్దే అడ్డుకుంటామని స్వామీజీలు హెచ్చరించారు. జగన్ కు వ్యతిరేకంగా అలిపిరి వద్ద నిన్న పలువురు స్వామీజీలు నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. మరోవైపు, తిరుపతిలో జగన్ కు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జనసేన నిర్ణయించినట్టు తెలుస్తోంది. డిక్లరేషన్ అనేది టీటీడీ చూసుకునే ప్రక్రియ అని... ఇతర మతాల గురించి ఎలాంటి కామెంట్లు చేయొద్దని పవన్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళన కార్యక్రమాలకు జనసేన శ్రేణులు దూరంగా ఉంటున్నాయి. బీజేపీ శ్రేణులు అప్పుడే రంగంలోకి దిగాయి. ఇంకోవైపు జగన్ పర్యటన నేపథ్యంలో తిరుపతిలో పోలీసు భద్రతను పెంచారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, నిరసన కార్యక్రమాను చేపట్టకూడదని పోలీసులు తెలిపారు.

## పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపా యాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం అని అన్నారు. హైదరాబాద్ టెక్నాలజీ హబ్‌గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బయోలాజికల్–ఈ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో 'వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్'గా నగరం ఖ్యాతి గడించిందని చెప్పారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని, ఇక్కడ ఏఐతో నిర్వహించే పరిశ్రమలు, ఏఐ అభివృద్ధి, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్, గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్నామని, ఈ విభాగాల్లో ఆసక్తి, అనుభవం ఉన్న కంపెనీలకు తెలంగాణ స్వాగతం పలుకుతుందన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఇంధన, పారిశ్రామిక విధానాలు రూపొందించామని, కొత్త ఆవిష్కరణలకు, ఆర్థికాభివృద్ధికి, పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశాలున్నాయని తెలి పారు. సదస్సులో ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్‌ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు, ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులు, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్ వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం

తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డెయిరీ, ఫలక్‌నుమా బావిని ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనుంది.

**హెచ్‌సీఎల్ మరో క్యాంపస్.. అదనంగా 5 వేల ఉద్యోగాలు**

హైదరాబాద్: ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నగరంలోని హైటెక్ సిటీలో త్వరలో కొత్త క్యాంపస్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త క్యాంపస్ ద్వారా మరో 5 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్ రోష్నీ నాడర్ మల్హోత్రా శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. కొత్త క్యాంపస్ ప్రారంపోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్.. విద్యార్థులకు మెరుగైన శిక్షణ, విద్యావనరుల విస్తరణ లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పనిచేయాల్సిందిగా హెచ్‌సీఎల్‌ను కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్‌సీఎల్ చేస్తున్న కృషిని సీఎం అభినందించారు. హెచ్‌సీఎల్‌కు తగినంత సహకారం అందిస్తామని చెప్పారు. నైపుణ్య శిక్షణ ద్వారా యువత సాధికారత కోసం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములం అవుతామని రోష్నీ నాడర్ హామీ ఇచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీతోపాటు హెచ్‌సీఎల్ విద్యాకార్యక్రమాలను రాష్ట్రంలోని ఇతర వర్సిటీలకు విస్తరిస్తామన్నారు.

## మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

ఈ ఏడాది మార్చి 28న చెన్నై కస్టమ్స్ అధికారులు హర్షరెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కస్టమ్స్, డీఆర్ఐ కేసుల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు దర్యాప్తులో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాల రక్షణలో సోదాలు కొనసాగాయి. పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహా పొంగులేటి కుటుంబ సభ్యులకు చెందిన సంస్థల ఆర్థికలావాదేవీలపైన ఆరా తీసినట్టు సమాచారం.


**కేసు వివరాలివీ..:** హాంగ్‌కాంగ్‌లో నివాసముండే మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ ఈ ఏడాది ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి చెన్నైకి వచ్చాడు. అతని వద్ద కస్టమ్స్ అధికారులు విదేశాలకు చెందిన రెండు లగ్జరీ వాచ్‌లు స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్‌ను కస్టమ్స్ అధికారులు విచారించగా, మధ్యవర్తి నవీన్‌కుమార్ పేరు వెల్లడించాడు. ఈ క్రమంలో నవీన్‌కుమార్ ద్వారా పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి ముబీన్ నుంచి దాదాపు రూ.7 కోట్లు విలువ చేసే ఏడు లగ్జరీ వాచ్‌లను కొనుగోలు చేసినట్టు ఆరోపణలున్నాయి. దీనిపై సమాధానం ఇవ్వాలని కస్టమ్స్ అధికారులు గతంలో నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో రూ.100 కోట్ల విలువైన లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. దీంతోమనీలాండరింగ్ కోణంలో తనిఖీలు కొనసాగుతున్నాయి.

**ఈడీ దాడులను ఖండించిన మంత్రి సీతక్క**

ఈడీ దాడులను మంత్రి సీతక్క ఖండించారు. 'ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ఈడీ, సీబీఐలను పచ్చిగా దుర్వినియోగం చేస్తోంది. తమకు అనుకూలంగా రాజ్యాంగ విరుద్ధంగా దర్యాప్తు సంస్థలను వాడుకుంటోంది' అని సీతక్క ఒక ప్రకటనలో మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటిపై ఈడీ అధికారులకు సోదాలకు కారణం బీజేపీ కుట్రలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తెలిపారు.

## లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి

**సీజేఐకి షర్మిల లేఖ అధికార, ప్రతిపక్ష పార్టీల శైలి మత ఘర్షణలకు ఆజ్యం పోసేలా ఉందని మండిపాటు**



అమరావతి, సెప్టెంబరు 27 : 'తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కల్తీ జరిగిందంటూ వస్తోన్న ఆరోపణలపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలి. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ కోసం వేసిన సిట్ తన ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేసేలా సుప్రీం కోర్టు ఆదేశించాలి' అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆమె శుక్రవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. తిరుమల లడ్డూ వివాదాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి దర్యాప్తు చేయాలని ఆమె తన లేఖలో కోరారు. దీనిపై షర్మిల మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో మత ఘర్షణలకు ఆజ్యం పోసేలా అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. దీక్షలు, ప్రమాణాలు కాదు... నిజం కావాలి. డిక్లరేషన్ నిబంధనలు అందరికీ వర్తిస్తాయి. రాష్ట్రంలో అసలు పాలన జరుగుతోందా? సీఎం చంద్రబాబు శాంతి హోమాలు చేస్తుంటే.. పవన్ దీక్షలు చేస్తున్నారు. జగన్ ప్రక్షాళన పూజలంటూ రాజకీయాలు చేస్తున్నారు. మార్కెట్‌లో ఆవు నెయ్యి రూ.700 నుంచి రూ.1,000 మధ్య కనిష్ఠ ధరకు దొరుకుతోంది. అదే నెయ్యి రూ.310కి ఇస్తామంటే... అది కల్తీది అన్న కామన్ సెన్స్ జగన్‌కు లేదా? లడ్డూలో కల్తీ జరిగిందని తెలుసు. జంతువుల ఆయిల్ కలిపారని కూడా తెలుసు. ఎన్‌డీడీబీ రిపోర్టు కూడా సాక్ష్యంగా ఉంది. అన్ని ఆధారాలున్నా చర్యలెందుకు లేవు? మత ఘర్షణలు జరగాలని రహస్య ఎజెండాతో పవన్ మాట్లాడుతున్నారు. బీజేపీ డైరెక్షన్‌లో పవన్, ప్రధాని మోదీ డైరెక్షన్‌లో చంద్రబాబు నడుస్తున్నారు. గతంలో తిరుమల దర్శనానికి వచ్చిన మోదీ 120 కోట్ల మంది భారతీయులకు మంచి జరగాలని మొక్కుకున్నామన్నారు. ఇప్పుడు తిరుమల లడ్డూ వివాదంపై ఎందుకు మౌనం వహించారు? సీబీఐ విచారణకు ఎందుకు ముందుకు రావడంలేదు? వంద రోజుల కూటమి పాలనపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందనే తిరుమల లడ్డూ అంశాన్ని తీసుకువచ్చారు. తిరుమల లడ్డూ అంశంపై సవాళ్లు, ప్రతిసవాళ్లు, ప్రమాణాలు, ప్రక్షాళనలు కాదు. నిజం కావాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

# స్పీర్చువల్ అండ్ వెల్నెస్ కేటగిరి లో సోమశిల గ్రామానికి జాతీయ అవార్డు

జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 27



ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో అవార్డు నీ అందించిన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్.నాగర్ కర్నూల్ జిల్లా అటవీ శాఖ అధికారి కల్వరాల నరసింహ ఈ అవార్డును అందుకోవడం జరిగింది.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి "రూరల్ విలేజ్ టూరిజం " లో భాగంగా 36 గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది.నేడు న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సోమశిల గ్రామం తరపున భారత ఉప రాష్ట్రపతి జగదీద్ దన్ ఖర్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి గా నేడు అవార్డు ను తీసుకోవడం జరిగింది.గతంలో మంత్రి గా జూపల్లి కృష్ణారావు సోమశిల గ్రామంలో పర్యాటక రంగానికి ఉన్న అవకాశాలను గుర్తించి అభివృద్ధి చేయడం వలనే నేడు జాతీయ అవార్డు కు సోమశిల ఎంపిక కావడం జరిగింది.ఈ అవార్డు ల కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకవాత్ ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి సురేష్ గోపి ,కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి గారు పాల్గొన్నారు.



# హుజురాబాద్ సబ్ కోర్టు పిపి గా రాజిరెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామానికి చెందిన గౌరు రాజిరెడ్డి ని హుజురాబాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కోర్టులో అడిషనల్ పిపి గా ఉన్న శరత్ ను పదోన్నతిపై కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టుకు బదిలీ చేసారు. కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పీపీ గా ఉన్న రాజిరెడ్డి ని ఇక్కడ ఇంచార్జ్ గా నియామకం జరిపారు. కరోనా సమయంలో రాజిరెడ్డి ఇంచార్జ్ అడిషనల్ పీపీ గా ఇక్కడ ఏడాదిన్నర పాటు పనిచేసారు.



# హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం దాతుర్యం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన పద్మశాలి కుల బాంధవుడు కీర్తిశేషులు కోట లక్ష్మణ్ ఇటీవల మృతి చెందాడు. లక్ష్మణ్ కుటుంబ పరిస్థితి చూసి హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం 50 కిలోల బియ్యం మరియు వంటనూనె ప్యాకెట్లు అందజేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, జిల్లా కో కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, ఇప్పకాయల సాగర్, చేనేత ఐక్యవేదిక నాయకులు కుడికాల సాయి, మరియు ధర్మరాజు పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఇప్పలపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి సాయి పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు



# ఆకృతి డెవలపర్ బ్రోచర్స్ విడుదల.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్27:

హనుమకొండ జిల్లా భద్రకాళి అమ్మవారి దేవాలయం లో ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ బానోత్ రవీందర్,మల్లేశం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రోజు భద్రకాళి పూజారులచే ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ బ్రోచేర్స్ ని పూజ చేయించి భద్రకాళి అయ్యగారు చేత దేవాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్,అలువాల రాజ్ కుమార్,సోమేశ్వర్,ఎండి కాసిం భూక్య మోహన్ నాయక్,అశోక్,పున్నం,కరంటోత్ తిరుపతి నాయక్,లాకవత్ సుమన్, తాళ్లపల్లి నవీన్ మొదలైన వారు పాల్గొని బ్రోచర్స్ నీ విడుదల చేయడం జరిగింది.తరువాత ఆఫీసులో సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది.ప్లాట్స్ బుకింగ్ కూడా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ బానోత్ రవీందర్ నాయక్ మల్లేశం కృష్ణ ప్రసాద్.

# సెప్టెంబర్ 30 న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా ను విజయవంతం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

మహబూబాబాద్ జిల్లా లో 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు,3 నేర చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్,స్కీం వర్కర్ ల పర్మినెంట్, అసంఘటిత కార్మికులు హమాలీ, ఆటో అండ్ మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు తదితర సమస్యల పరిష్కారం కోసం ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో రెండు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు హమాలీ వర్కర్స్ యూనియన్ అద్యక్షులు పర్వత కోటేశ్ అన్ని రంగాల కార్మికులను కోరారులిమహబూబాబాద్ పట్టణంలోని రాజ్ దాల్ మిల్. హమాలీ కార్మికులతో ధర్నా పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్వత కొటేశ్ మాట్లాడుతూ,గత పది సంవత్సరాల మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు హమాలీ,తదితర అసంఘటిత రంగ కార్మికుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు.హమాలీ కార్మికుల శ్రమతో ఎగుమతి దిగుమతి ద్వారా దేశం మొత్తం ప్రజలకు అనేక రకాల వస్తువులను అందుబాటులోకి తెస్తున్న హమాలీ కార్మికులకు నేటికీ భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ గానీ,గుర్తింపు కార్డులు,పెన్షన్ సౌకర్యం గానీ లేకుండా చాలా నిర్లక్ష్యంగా,కఠినంగా పాలనను కొనసాగించాయని,పైగా మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలలో చాలా వరకు కార్మికులకు ఉపయోగకరంగా ఉన్నాయని,మోడీ ప్రభుత్వం వాటిని పూర్తిగా రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చి,కార్మిక హక్కులను,చట్టాలను కాలరాయడానికి పూనుకున్నదని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ రంగాలకు సంబంధించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా



విడుదల జీ ఓ లను విడుదల చేయలేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలకు గడుస్తున్నపటికి కార్మిక మంత్రిని కేటాయించలేదని,సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలను ఉదృతం చేయాలని అందులో భాగంగానే సెప్టెంబర్ 30 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మిక మహా ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ వేణుగోపాల్ శ్రీను నాగేంద్రబాబు రామకృష్ణ నరేష్ శివరామకృష్ణ శ్రీరామకృష్ణ వినోద్ హరీష్ శంకర్ సందీప్ విగ్నేష్ సురేష్ సాంబశివరావు రాంబాబు కృష్ణ యాకూబ్ హరీష్ శ్రీను మంగిలాల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా మన జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని సమరంలో కొనసాగుతూ హైదరాబాద్ జలదృశ్యంలో ఉన్న ఇల్లును కూడా తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసి తెలంగాణ సాధించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తూ మంత్రి పదవిని కూడా గడ్డిపరకలాగా వదిలేసి నటువంటి మహా గొప్ప సమరయోధుడు అతను మన పద్మశాలి బిడ్డ అయినందుకు మన మంతా ఆయన ఆశయాలను కొనసాగిద్దామని మీకందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్త.అంతేకాకుండా మన పద్మశాలి బిడ్డల పరిస్థితి ఒకసారి ఆలోచిస్తే చేనేత కార్మికులు రాష్ట్రంలో అనేకమంది ఆత్మహత్య చేసుకోవడం గమనిస్తే చేయడానికి పని లేక చేసిన పనికి ఫలితం లేక చేయడానికి పని లేక. పిల్లలను చదివించలేక పెళ్లిళ్లు చేయలేక అనేకమంది అయోమయ స్థితిలో ఉన్న వారే ఆత్మహత్యలు చేసుకున్నా అంతేకాదు మన పద్మశాలి బిడ్డలు



ఇక్కడ బ్రతకలేక అనేకమంది మన జిల్లాలో దరిదాపు 5 వేల నుండి 6000 కుటుంబాలు సూరత్ బాంబే అహ్మదాబాద్ సోలాపూర్ భీమండి ప్రాంతాలలో అనేక అవస్థలు పడుతూ ఉన్న ఊరును కన్నతల్లిని అన్నదమ్ములను అక్క చెల్లెలు అందరినీ వదిలి పిల్లలను చదివించుకోలేక అనేక అవస్థలు పడుతూ బ్రతుకుతున్నారు.అందుకోసం మన మహబూబాబాద్ జిల్లాలో ఒక 200 ఎకరాల భూమిని మా పద్మశాలిలకు ప్రభుత్వం కేటాయిస్తే ప్రభుత్వ రేటు ప్రకారంగా కొనుగోలు చేసి టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేసుకొని 20000 మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అదేవిధంగా మెమోరాండం కలెక్టర్ కి అందించడం జరిగింది జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ గారి శృతి వనంతో పాటు విగ్రహాన్ని నిర్మించడానికి మహబూబాబాద్ బస్టాండ్ దగ్గరలో వివేకానంద సెంటర్లో అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం. జరిగింది వీటన్నిటికీ కలెక్టర్ సానుకూలంగా స్పందించినారు ధన్యవాదాలు....,.,.....మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జిల్లా పద్మశాలిల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారు కాబట్టి మనమంతా సొంత పనులు చేసుకుంటూ అడగకపోతే అమ్మ కూడా అన్నం పెట్టదు అందుకోసం పద్మశాలి .హక్కుల కోసం కులం అభివృద్ధి కోసం పింఛన్ల కోసం కమిట్మెంట్ కోసం మనమంతా కలిసి పని చేద్దామని కోరుకుంటున్నాను

# అధికారుల నిర్లక్ష్యమా? పాలకుల వైఫల్యమా.?

## - ఇంకెన్నాళ్లీ ఈ అజిలాపూర్,బైరాపురం రోడ్ల దుస్థితి

## - ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ! ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు..?

వెల్దండ,సెప్టెంబర్,28(జనసముద్రం న్యూస్)



వెల్దండ మండల పరిధిలో బైలాపూర్ నుండి అజిలాపూర్ గ్రామానికి వెళ్లేందుకు ఉన్న మట్టి రోడ్డు అస్తవ్యస్తంగా గుంతలు పడి ఉండడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు ప్రయాణికులు అంటున్నారు.. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై గుంతలలో నీరు చేరి రోడ్డు బురదగా మారడంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు, దీనిని అధికారులు గానీ.! ప్రజా ప్రతినిధులు గాని.! ఎవరు కూడా పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి పాలకులు వస్తున్నారు పోతున్నారు కానీ! ఈ రోడ్డును పట్టించుకున్న నాధుడే లేరని వారు వాపోతున్నారు,దీనిపై సంబంధిత అధికారులు అదేవిధంగా నియోజకవర్గ శాసనసభ్యులు దీనిపైన వెంటనే స్పందించి సరైన రోడ్డు నిర్మాణం చేసి వారి ఇక్కట్లు తొలగించాలని పరిసర గ్రామ ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు..

# ఎల్ ఓ సి అందజేత



జన సముద్రం న్యూస్, భీమారం: భీమారం మండలంలోని కాజిపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాదులో చికిత్స పొందుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకుడు షడం శెట్టి రమేష్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకపోగా వెంటనే మూడు లక్షల 50 వేల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కును ఇవ్వగా బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుడు రమేష్ హైదరాబాద్ హాస్పిటల్ లో వారి కుటుంబ సభ్యులకు అందజేశాడు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగానే వెంటనే స్పందించి ఎల్ఓసి మంజూరు చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు



# మల్లికార్జున స్వామి మెటల్ మర్చంట్ షాప్ ను ప్రారంభించిన సమ్మిగౌడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో గల మల్లికార్జున స్వామి మెటల్ మర్చంట్ నూతన షాపును శుక్రవారం నాడు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు...

# పట్టభద్రులరా అలోచించండి కార్పొరేట్ శక్తులకు అవకాశం ఇవ్వకండి

## - లంకదాసరి కళ్యాణ్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా కన్వీనర్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి




హుజురాబాద్: రానున్న కరీంనగర్, అదిలాబాద్, మెదక్ ,నిజామాబాద్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కొందరు కార్పొరేట్ శక్తులు పోటీచేయాలని చూస్తున్నారు. ఈ కార్పొరేట్ శక్తులు పోటిచేస్తే గెలిచిన తర్వాత వారియెక్క ఆస్తులను కాపాడుకునే పనిలో నిమగ్నమైతారని దీని ద్వారా పట్టభద్రులు నష్టపోతారని ఆఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ ఆవేదన వ్యక్తంచేశారు.పట్టభద్రులందరు ఆలోచనలు చేయాలి ఈ కార్పొరేట్ శక్తులను శాసనమండలికి పంపుతే వారు వారియెక్క సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా నిర్మించుకొనీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతారని పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తారని ఆయన అన్నారు. అందుకనే పట్టభద్రులందరు ఉన్నత విద్యవంతులు,మేధావులు కావున ఆలోచించి ఎవరైతే మన నిరుద్యోగిత తదితర సమస్యలు పరిష్కరించాలని శాసనమండలిలో గళం వినిపిస్తారో వారికి శాసనమండలి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మండలికి పంపాలని పట్టభద్రులను కోరారు. పోటిచేసే అభ్యర్థులు కూడా వారు ఇదివరకు చేసిన సేవలపైన స్వేత పత్రం విడుదల చేసి పోటీలో నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.



# స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ గారు అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు .ఈకార్యక్రమం లో ఏఆర్ డి.ఎస్పి విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు,ఆర్ ఐ లు అనిల్, నాగేశ్వర్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవో ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్, భీమారం: భీమారం మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ ను భీమారం మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు భీమారం మండలం నూతనంగా ఏర్పడడంతో అలాగే పూర్తి గ్రామీణ మండలం కాబట్టి వారు మండలాన్ని అభివృద్ధిశలో తీసుకువెళ్లాలని నాయకులు వారిని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గద్దె రాంరెడ్డి పోడేటి రవి జరుపుల రాజ్ కుమార్ నాయక్ గుండు తిరుపతి ఉప్కమల్ల శ్రీనివాస్ కొత్త సత్తిరెడ్డి అనపర్తి రమేష్ భూక్య లక్ష్మణ్ బానోతు విజయ్ పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్లో హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్.

ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షుడు ఎస్బి గుల్షన్.గత ప్రభుత్వ హయంలో అధికారులు అనుమతులు ఇవ్వడంతోనే భవన నిర్మాణలు చేపట్టారు. భవన నిర్మాణలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని బాధితులకు నష్ట పరిహారం అందించాలి. హైడ్రా పేరుతో ఇచ్చిన హామీలను డైవర్షన్ చేయడం సరైంది కాదు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను పక్క దోవ పట్టిస్తూ మోసం చేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి.

## ప్రపంచ సాహితీ సదస్సుకు ప్రభాకరాచార్యులు



అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ : వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా,ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో నిర్వహిస్తున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త, సి.నా.రె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపిక అయ్యారు. ఈమేరకు సదస్సు సంచాలకులు రాధిక మంగిపూడి నుండి సమాచారాన్ని అందుకున్నారు. నవంబర్ 22,23 తేదీలలో దోహాలోని యం.ఐ.ఇ, యస్.పి.పి యూనివర్సిటీ ఆడిటోరియం లో జరిగే ఈ సదస్సులో "తెలుగు సాహితీవనంలో వ్యంజకాలు" అను అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు హాజరయ్యే ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో అశ్వారావుపేట వాసికి అవకాశం రావడం పట్ల ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## కళా జాతర బృందం చేహెచ్ఐవి పై అవగాహన సదస్సు:- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంచిర్యాల ఆధ్వర్యంలో జన్నారం బస్టాండ్ లో కళా జాతర బృందం చే హెచ్ఐవి పైన అవగాహన సదస్సు జరిగింది. తరువాత ఇంధన్ పెల్లి గ్రామంలో జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో ఐ ఈ సి క్యాంపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. డి ఎం డి ఓ సంతోష్ స్నేహ ఎన్జీవో మరియు ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు వై ఆర్ జి కె లింక్ వర్కర్స్ సుధారాణి, స్వప్న,విజయ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో దేవర సినిమా సంబరాలు

జన సముద్రం న్యూస్. అశ్వారావుపేట మండలంలో దేవర సినిమా నాలుగు గంటలకు రిలీజ్ కావడంతో అశ్వారావుపేట సాయి సుమన్ థియేటర్ దగ్గర ఎన్టీఆర్ అభిమానులు ఫ్లెక్సీలుతో అలంకరించి మిడ్ నైట్ షో చూసి ఆనందించిన అభిమానులు తీన్మార్ డప్పులతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు . అనంతరం రింగ్ రోడ్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోర్ల వెంకన్న. బొడ్డపాటి దిలీప్ . అల్లూరి నవీన్ . చిన్నంశెట్టి నాగు. గాడిచర్ల ఏసు . పెద్దఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఘన సన్మాన సభకు భారీగా తరలి వెళ్లిన మానుకోట ఉద్యమకారులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 మానుకోట జిల్లా ఉద్యమకారులు ఫోరం మానుకోట జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న ఆధ్వర్యంలో జెండా ఊపి హైదరాబాదుకు బయలుదేయడం జరిగింది. మానుకోట జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం" ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించడం జరిగింది.ఉద్యమకారుల డిమాండ్స్ ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంప్రతి ఉద్యమకారునికి పెన్షన్, మిగతా సౌకర్యాలు కల్పిం చాలని కోరారు.అదేవిధంగా ఉద్యమకారుల ను గుర్తించుటకు ప్రత్యేక కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా కానీ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తే ఆ పార్టీ చరిత్ర లో నిలిచిపోతుంది అని ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చక పోతే తెలంగాణ ఉద్యమ చరిత్రలోచరిత్ర హీనులుగా నిలిచిపోతారు అనిఉద్య మకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉద్యమకారుల ఫోరం పార్లమెంటు కన్వీనర్ ధర్మాసోతు నారాయణ సింగ్,ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రామ్ నాయక్, బీసీ సంఘ ఉద్యమకారుల ఫోరం సలహాదారుడు నాయకులు శాంతం రామరాజు,గంగుల శీను,గుంజ



హనుమంతు, భూక్యరమేష్, జెర్రిపోతుల వెంకటయ్య, బాదావత్ సురేష్ఆగుర్తి రాము, బొందే కొల్ల పౌల్ రాజ్, భాష, గార్ల మండల ఉద్యమకారులుకొమరాజు జగదీష్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ జడ సత్యనారాయణ,గుగులోతు సక్రు, పిల్లలమర్రి వీరస్వామి, ఎస్ కే జానీ, బాల బత్తుల నాగ చారి, బాల బత్తుల సునీత, ఎర్రబోయిన రుక్మారావు, ఏసుమల్ల రాజశేఖర్, దార్ల మల్లిబాబు, అక్కినపల్లి సతీష్, రావూరి ప్రశాంత్, ఇర్రి రవి, ఎస్కే యాకూబ్ పాషా, వనిత, భూక్య శ్రీనివాస్, వెంకట్ నాయిని శ్రీనివాసరెడ్డి, మల్సూర్, శివాజీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలనకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 151 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంధ) బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సావిత్రబాయి పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంధ) మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ జగ్గన్న బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న అన్నగారిన వర్గాలకు శూద్రులకు దళితులకు మహిళలకు చైతన్యం కలిగించడం కోసమే సత్యశోధక సమాజ్ స్థాపించడం జరిగిందని అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సత్యశోధకు సమాజ్ వారోత్సలో భాగంగా ఈరోజు బయ్యారంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు ప్రపంచంలో లేని కుల వ్యవస్థ భారతదేశం లో ఉందన్నారు 77 సంవత్సరాల అధికార మార్పిడి తర్వాత కూడా దేశంలో కుల అనిచివేత అంటరానితనం కుల హత్యలు జరగటం సిగ్గుచేటు అన్నారు కులం అనే రాక్షసి మనుషుల మధ్య వైశ్యమ్యాలను సృష్టిస్తూ వివక్ష అంటరానితనం అత్యాకాండ అత్యాచార్లకు గురిచేస్తుందన్నారు కులవక్షతకు వ్యతిరేకంగా వేమన, తూరారాం, కబీర్ నానక్ ,మొదలుకొని జ్యోతిరావు పూలే అంబేద్కర్ వరకు ఎంతోమంది ఎన్నో సంస్కరణోద్యమాలు నిర్వహించారన్నారు ప్రస్తుత పాలక బూర్జవ పార్టీలు ముఖ్యంగా బీజేపీ ఆర్ఎస్ఎస్ కేంద్రంలోని




పాలకులు కుల మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రజలను పొందుతున్నారని అధికారాన్ని ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు కులమతాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం జక్కుల యాకయ్య బయ్యారం మండల నాయకులు పూజలు లచ్చయ్య బయ్యారం టౌన్ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ, చిన్నం రమేష్ జల్లి వెంకన్న ,ఎస్కే జానీ గండు గుట్టయ్య భతూల కృష్ణ వంగ రవి నారాయణ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్.27

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోతెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు , బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహొద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి బిసి సంఘ నాయకులు, అధికారులు మరియు పద్మశాలి



సంఘం జిల్లా నాయకులు వేముల వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ చలమల్ల నారాయణ చెన్నూరు విజయలక్ష్మి రాపాక కృష్ణ చెన్న సీతారాములు గుర్రపు సత్యనారాయణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దొంత పురుషోత్తం దొంతు నరేష్ బొద్దుల రమేష్ మరియు వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27)

రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. బంజారాహిల్స్ లో ఉప ముఖ్యమంత్రి నివాసంలో చోరీకి పాల్పడిన దుండగులు పలు వస్తువులు ఎత్తికెళ్లినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నిందితులు బిహార్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఘటనకు సంబధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27

తెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ పిలుపుఈ నెల 29 న ఖమ్మం జిల్లా లో జరిగే యాదవ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా సూత్రపు రాజు యాదవ్ పిలుపునిచ్చారు రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యాదవులకు గుర్తింపు గౌరవం లేకుండా పోయింది యాదవుల జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవులు నామినేటెడ్ పార్టీ పదవులు కేటాయించ వలసిన ప్రభుత్వం.యాదవుల పై వివక్ష చూపిస్తుంది యాదవ ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేకపోవడం బాధాకరం అందుకే యాదవులు తమ వాటా కోసం (ఆత్మగౌరవం) పోరాటం చేయాలి ఖమ్మం సదస్సు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా తమ హక్కులు ఆత్మ గౌరవం కోసం పోరాడుదాం ఖమ్మం లో జరిగే తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయడానికి యాదవులు అధిక సంఖ్యలో రావాలని రాజు యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్య దర్శి నసర్ల బాబురావు యాదవ్ గార్ల మండల అధ్యక్షులు చెవుల మహేష్ యాదవ్ గౌరవాధ్యక్షులు గజ్జిరామయ్య యాదవ్, మోహన్ యాదవ్ ,రవి యాదవ్, పల్లెబోయిన లింగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్)

గర్భిణీ స్త్రీలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందించే పోషక పదార్థాలను సక్రమంగా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు అందేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఇప్పనపల్లి చారి ట్రబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలోమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్యఆధ్వర్యంలో వందమంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా వెల్ఫేర్ అధికారి సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్ సాజీద, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎస్సై అనూష, సిడిపిఓ కస్తూరి, ఏసిడిపిఓ నర్సింగా రాణి, సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ కమిషనర్ ను సన్మానించిన ఉత్సవ కమిటీ

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం గారి ఆధ్వర్యంలో ఈరోజు బోనగిరి మున్సిపల్ కమిషనర్ అదే విధంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు గారిని కలిసి సన్మానించి మెమెంటోని అందించడం జరిగింది భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ నవరాత్రులలో భువనగిరి పట్టణమంతా పరిశుభ్రం చేసి గణేష్ మండపాల వద్ద ప్రతిరోజు శుభ్రపరుస్తూ భువనగిరి పట్టణమంతా రోడ్ల పైన పెద్ద చెరువు వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు నిర్వహించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను కొమ్మలను తొలగించి భువనగిరి పట్టణ ప్రజలంతా సంతోషంగా నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఏర్పాట్లను నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు గారికి అదేవిధంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు జవాన్లు వారందరినీ సన్మానించి గణేష్ ఉత్సవ సమితి నుండి ధన్యవాదాలు తెలిపాము ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు దేవరకొండ నరసింహా చారి ఉపాధ్యక్షులు నామోజు రాజు తాడూరి రాజ్ కుమార్ కానుకంటి ప్రేమ్ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కృష్ణ చారి కోశాధికారి కోకల రవీందర్ కానుకుంట్ల రమేష్ కోటి కాలియా మరియు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్లోని వారాసి గూడ ప్రాంతంలో బ్రాహ్మణ కుటుంబం పై దాడి చేసిన సంఘ ద్రోహ శక్తులపై చర్యలు తీసుకోండి.

### - గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్.



జన సముద్రంసెప్టెంబర్ 27 బ్యూరో చీఫ్ టి. జి ,%ు%ఎ.పి.

హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతాలలో అంతంత మాత్రం గా వివిధ వృత్తులలోకుటుంబ పోషణ చేసుకుంటున్న బ్రాహ్మణ సమాజం వారు అధిక శాతం మంది అద్దె ఇళ్లలోనే కాలక్షేపం చేస్తుంటారు. తాము నివాసం ఉంటున్న ఇళ్లలో కార్యక్రమాలు చేసుకునే వసతులు లేక ఇతర బ్రాహ్మణుల ఇళ్లలో పితృ కార్యాలు, ఆబ్దికాలు , మాసికాలు ఈ విధంగా ఇతర కార్యక్రమాలు తక్కువ ఖర్చుతో చేసుకుంటూ ఉంటారు. వారాసిగూడ ప్రాంతంలో ఇందిరా నగర్ లో తక్కువ ఖర్చుతో బ్రాహ్మణులకార్యక్రమాలు చేయించే కుంచేటి. ప్రసాద్ శర్మ ఇంటిపై ఆ ప్రాంతానికి చెందిన సంఘ వ్యతిరేక శక్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి వెంకటరమణ శర్మ, భాగవతుల ప్రసాద్ శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురాణం.రామప్ప శాస్త్రి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి బుక్కపట్నం. రామాచార్యులు తెలిపారు.మహాలయ పితృపక్షాలు జరుగుతున్న ఈ సమయంలో తక్కువ ఖర్చుతో అనేకమంది బ్రాహ్మణ సోదరులకు తమ ఇంటి వద్ద కార్యక్రమం చేసుకునే అవకాశం కల్పిస్తున్న ప్రసాద శర్మ పై దాడి చేసి తప్పుడు కేసు బనాయిచడాన్ని కూడా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘ వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవికుమార్ శర్మ విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా కోండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

జనసముద్రం ప్రతినధి పి శ్రీనివాస్

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు నైజాం వ్యతిరేక పోరాట యోధుడు మూడు తరాల ఉద్యమ నేత తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ జాతిపిత బాపూజీ కి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలని అలాగే తెలంగాణ పాఠ్య పుస్తకాలలో జాతిపిత జీవిత చరిత్ర చేర్చాలని కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల రాజాధికారంలో కి రావాలని ఆశించిన మొదటి వ్యక్తి మన కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రవర్ణాల ఆధిపత్యం అంతం కావాలని శతాబ్దాలుగా అనుచవేతకు గురైన దళిత బహుజనులు అధికారంలోకి రావాలని విభిన్న ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారు తెలంగాణ కోసం చివరి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి తున్న ఎక్స్ సమయంలో 97 ఏళ్ల వయసులో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తీవ్రమైన చలికి 2011 నవంబర్లో వారం రోజులు పాటు ఢిల్లీలో జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం నిరాహార దీక్ష ను బాపూజీ పూనుకున్నారు ఇలాంటి మహనీయుని 109వ జయంతి సందర్భంగా తెలంగాణ జాతిపిత అమరజీవి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈనాడు ఆమనగల్లు గ్రామంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవాలు విజయవంతంగా జరుపుకున్నాము ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో కుసుమ మాధవులత. తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్. పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ. అవ్వారి శివలింగం.భీమనపల్లి దుర్గయ్య.గుర్రం కేశవులు. అప్పం శ్రీనివాస్. ఎంగలి ప్రసాద్. చిలివేరి వాసు. అరగొండ మధు మామిడి శెట్టి రవి. తదితరులు పాల్గోన్నారు



## నిరుపేద కుటుంబానికి వైద్య అవసరం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఆర్కెపూడి గాంధీ.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27)

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ కి చెందిన షణ్ముఖ చారి గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్-ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 2,50,000 /- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్-ఎల్ ఓ సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తో పాల్గొన్న నాయినేని చంద్రకాంత్ రావు.



## మృతుడి కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ చేయూత

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

ఎస్బిఐ లైఫ్ లో పాలసీ తీసుకొని దురదృష్టవశాత్తు మృతి చెందిన ఏడు మేకల రవికుమార్ కుటుంబానికి బీమా సొమ్ము 6.50 లక్షల రూపాయల చెక్కు ను అందించి ఎస్బిఐ లైఫ్ ఆ కుటుంబానికి చేయూతగా నిలిచింది. వివరాల్లోకి వెళితే... ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామానికి చెందిన రవికుమార్ 2022లో హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకున్నాడు. కాగా గత మార్చిలో రవికుమార్ అనారోగ్యం కు గురై మృతి చెందాడు. దీంతో మృతుని భార్య కవితకు హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ గంగిశెట్టి సుధాకర్, డిప్యూటీ మేనేజర్ శ్రీ రామోజీ నాగేశ్వర్ లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మృతుడు రవికుమార్ తన కూతురు ధృతి పేరుతో పాలసీ తీసుకున్నాడని, పాలసీదారుడు మృతి చెందడం వల్ల భీమా డబ్బులు 6.50 లక్షల రూపాయల డబ్బులు ఇవ్వడమే కాకుండా ఆయన కంపెనీకి చెల్లించాల్సిన డబ్బులను 23 సంవత్సరాలు ఎస్బిఐ లైఫ్ చెల్లిస్తుందని అమ్మాయికి 25 సంవత్సరాలు వచ్చిన తర్వాత 75 లక్షల రూపాయలు ఎస్బిఐ లైఫ్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం నగేష్, అల్ల రాజు, కొత్తగట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

### జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:27 సెప్టెంబర్

జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందింది అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు. ఈరోజు జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్షం పడితే చాలు కాలనీలోని అనేక ఇందులో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. వార్డు ప్రజలకు మద్దతుగా బిజెపి నాయకులు ఈరోజు ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ



మున్సిపల్ %+ు% చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్ మోతే స్వామి తూడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు బూరుగుపల్లి రామ్ ఉడుగుల మహేందర్ ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ కన్నెబోయిన బద్రి మురికి మహేష్ కేశ స్వరూప దిండిగాల రాజశేఖర్ వడ్లపల్లి శ్రీనివాస్ గండ్ర సంపత్ రావు తదితరులు పాల్గొన్నార

# స్వర్ణగిరీశుడిని జీఐసీ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ దర్శించుకున్నారు.

జన సముద్రం జిల్లా ప్రతినిధి:స్వర్ణగిరీశుడిని రాజ్యసభ మాజీ సభ్యుడు, జీఐసీ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు ఘనంగా స్వాగతం పలికారు. స్వర్ణగిరీశుడిని దర్శించుకున్న అనంతరం వారు శమి వృక్షాన్నిఆలయ పరిసరాల్లో నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ (జీఐసీ) మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నదని, . తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నాటించాలని గొప్ప సంకల్పాన్ని ప్రారంభిస్తున్నామని దసరా పండుగ నాడు ఈ కార్యక్రమం లాంఛనంగా జమ్మి మొక్కలను నాటి ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను స్వర్ణగిరి అలయ ధర్మకర్త , ఆలయ ప్రధాన అర్చకుల చేతుల మీదుగా రాజ్యసభ మాజీ సభ్యుడు, జీఐసీ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ గారు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కాగానే, రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టును అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వేదకాలం నుంచి నిత్య జీవితంలో భాగమైన జమ్మిని ఊరిలో గుడిలో బడిలో భాగస్వామ్యం చేయాలన్న గొప్ప ఆలోచన చేసిన సంతోష్ కుమార్ కు అభినందనలు తెలిపారు. తమవంతుగా ప్రతీ ప్రాంతంలో జమ్మి మొక్క నాటేలా, రక్షించి



పెంచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఊరు ఊరికో జమ్మి చెట్టు... గుడిగుడికో జమ్మి చెట్టు! అన్నారు.



## 27వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు కోసం 248 కోట్లతో పనులు

### - నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తాం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):వరద కాలువకు తూములు ఏర్పాటు చేసి మోతె కాలువల ద్వారా 248 కోట్ల రూపాయలతో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు 27 వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు అందించేందుకు చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. మోతె రిజర్వాయర్ కి ప్రత్యమ్నాయంగా చేపట్టిన మోతె కాలువల పనులను తొందర్లోనే పూర్తి చేసి ఇక్కడి రైతుల కాళ్ళు కడుగుతామన్నారు. కాలువల కోసం తమ విలువైన భూములు ధారాదత్తం చేసిన వారికి ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేమని, వారికి ఎంత చేసినా తక్కువేనని వారికి నా పాదాభివందనాలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రతీ పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతు కుటుంబాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో పాటు గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ శివ సాయి సర్టిఫికేట్ కాన్వొకేషన్ పాల్గొన్న హైదరాబాద్ రీజియన్ ఐటిఐ ల ఆర్ డి డి రాజా

జన సముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరిలోని సిద్ధార్థ మరియు శివసాయి ఐటిఐ లలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు సర్టిఫికెట్ కాన్వొకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిఐ ల హైదరాబాద్ రీజనల్ ఆర్ఆర్ డి శ్రీ రాజా పాల్గొని సర్టిఫికెట్ లను అందజేశారుఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ లను దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఉన్నదని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీఐ ల పైనా ప్రత్యేక దృష్టి పెట్టి కొత్త ఐటిఐ లను అదేవిధంగా అన్ని ఐటిఐ లకు సొంత భవనాలను మరియు ఏర్పాటు చేస్తున్నారని నైపుణ్యం కలిగిన విద్యార్థులుగా అందరినీ తీర్చి దిద్ది మంచి టెక్నీషియన్లు గా విద్యార్థులు ఎదిగే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు అందుకోసం విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని చేజిక్కించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో యాదాద్రి ఐటిఐ ల కన్వీనర్ హరికృష్ణ మరియు కళాశాలల కరస్పాండెంట్లు కట్టా మోహన్ రెడ్డి, వారాల వైశాఖ రెడ్డి, అధ్యాపకులు నాగరాజు,భాస్కర్, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27)

స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆల్విన్ కాలనీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావి తరాలకు ఆదర్శనీయం అని అన్నారు. తెలంగాణ సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాంతం పోరాడారు అని గుర్తుచేశారు. దేశంలో బాపూజీ అని గౌరవం దక్కిన రెండో వ్యక్తి, మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలి, తెలంగాణ త్యాగశీలుల్లో ప్రథమంగా నిలిచే వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో యు బి డి సూపర్వైజర్ నాగ రాణి, జిల్లా గణేష్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు బి.వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు బిక్షమయ్య, గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, నరసింగరావు, అశోక్, ప్రకాష్, వెంకట్ నరసింహారావు, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొండ లక్ష్మణ్ బాబుజీ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27) శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర స్వాతంత్ర సమరయోధుడు రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు అనన్య దేశభక్తుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వా జయంతి సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వాళ్ల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని గుర్తు చేశారు అలాగే తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని,పదవియా ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలుచని తన పదవిని సైతం వదులుకున్నారని తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొని ఆడారు.భావితరాలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ,ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్, ,వేముల ఆంజనేయులు, పర్వతాల సతీష్ కుమార్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్,రమేష్ రావు, రమణారెడ్డి, రవీందర్ రావు, సాయి, బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జగన్, హరీష్, రవి, రాము, ఎల్లేష్, రవి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి దాత భగత్ సింగ్.

## ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారాం

మునగాల సెప్టెంబర్ 27 (జన సముద్రం న్యూస్) దేశంలో విద్యార్థి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత షాహిద్ భగత్ సింగ్ అని నాటి స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ చూపిన పోరాటపటిమే దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిందని నేటికీ దేశంలో విద్యార్థి యువతకు ఆదర్శప్రాయుడు భగత్ సింగ్ అని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారాం అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల ,కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ జయంతి వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, నాడు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతున్న సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ ను పార్లమెంటులో పొగ బాంబు వేసిన సంఘటనలో అరెస్టు చేసి జైలుకు పంపి ఎన్ని చిత్రహింసలు పెట్టిన వెన్ను చూపకుండా తన చివరి కోరిక దేశానికి స్వాతంత్రం తీసుకురావడమే అని నినదీస్తూ చిరునవ్వుతో ఉరికంబానికి ఉయ్యాల ఊగి తన ప్రాణ త్యాగంతో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చాడని, నేటికీ దేశంలోని విద్యార్థి యువతరానికి భగత్ సింగ్ స్ఫూర్తిదాయకమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో విద్యార్థి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ నాయక్, చందు, అక్కినపల్లి సాయిరాం, సిహెచ్ ప్రదీప్ ,వికాస్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆడమ్స్ బైక్ షోరూం నీ సందర్శించిన వొడితల సతీష్.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్ 27:ఆడమ్స్ ఈ బైక్ పేరుతో హుస్నాబాద్ పట్టణం లో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఆడమ్స్ ఎలక్టిక్ బైక్ షోరూంను ఈరోజు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని,రానున్న కాలంలో పెట్రోల్‌తో నడిచే బైక్‌లను కొనలేని పరిస్థితి వస్తుందన్నారు.ఈ క్రమంలో పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండానికి బ్యాటరీ బైక్‌లు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు,ఈ సందర్బంగా బ్యాటరీతో నడిచే బైక్‌లను పరిశీలించిన ఆయన వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ప్రజాప్రతినిధులు,షోరూం నిర్వాహకులు గుంటీపల్లి అజయ్,పెద్దపల్లి రవీందర్ ఆడమ్స్ టీం సభ్యులు మాజీ ప్రజప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులకు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు..



## ఆటలతోపాటు సినిమాలు చూపించండి సైజు థామస్

జనసముద్రం న్యూస్, గాలివీడు మండలం, సెప్టెంబర్ 27:

లిల్లీ మొదటి పిల్లల పాన్ ఇండియా సినిమాను నిన్న పావని థియేటర్ గాలివీడులో ప్రదర్శించబడింది. పిల్లల సినిమా కావడంతో మండలంలోని పలు పాఠశాల విద్యార్థులు ఈ సినిమాను తిలకించారు. ఈ సినిమాలోని పాత్ర కేయులు లిల్లీ మరియు దివ్య పిల్లల చుట్టూ ఈ కథ నడుస్తుంది. ఇలాంటి సినిమాలు సమాజంలో పిల్లలకు చాలా అవసరం అని పిల్లలకు ఆటలతో పాటు ఇలాంటి సినిమాలు చూపించాలని గౌతమ్ స్కూల్ మరియు రవిచంద్ర స్కూల్ డైరెక్టర్లు సైజు థామస్ మరియు షింటో ఇమాన్యుల్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసమే- బండి రమేష్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27)

కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే తప్ప ఏ ఒక్క నాయకుడి ప్రయోజనాల కోసం కాదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు హైడ్రా మీద నానాజీ చేసే నాయకులు తమ హయాంలోనే కుంటలు నాళాలు కబ్జా కు గురయ్యాయని మర్చిపోయి పేద ప్రజల పేరుతో వారిని రెచ్చగొట్టి వారి మాటలను దాక్కుంటున్నారని రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే తప్పనిసరిగా చెరువుల సంరక్షణ తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పుష్పారెడ్డి ని శుక్రవారం బండి రమేష్ సమక్షంలో అధికారి సత్యనారాయణచే భరత్ నగర్ కూరగాయల మార్కెట్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంపద సృష్టించడం, పేద ప్రజలకు పంచడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ప్రతిరోజు 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు . కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఎవరూ నిరుత్సాహానికి గురికా వద్దన్నారు నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తాను 24 గంటలు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు చైర్మన్ పుష్ప రెడ్డి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కమిటీ డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా, రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం, ద్రోహాన్ని చేస్తున్నచంద్రబాబు నాయుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.



రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,27 వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిసూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల సాంకేతిక కేంద్రం (ఎంఎస్ఎంఈ)ను కొప్పర్తి నుంచి అమరావతికి తరలించొద్దని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు చంద్రబాబునాయుడు ఎప్పుడూ మంచి చేయక పోగా, తీవ్రమైన ద్రోహం, అన్యాయాన్ని చేస్తూ వస్తున్నారన్నారు.రేపటి తరానికి వెన్నెముక లేకుండా చేస్తున్నారన్నారు.ఇది క్షమించరాని నేరమన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 12 MSME (Micro, Small and Medium Enterprises) సూక్ష్మ, చిన్న అండ్ మధ్య తరహా పరిశ్రమల శిక్షణా కేంద్రాలను మంజూరు చేయగా అందులో ఒకటి వైఎస్ఆర్ కడప జిల్లాలోని కొప్పర్తి దగ్గర ఏర్పాటుకు అనుమతిఇవ్వడం జరిగిందన్నారు.ఎంఎస్ఎంఈ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువతకు ప్రపంచస్థాయి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తో పాటు వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీ కోర్సులు డిప్లమా,, పోస్ట్ డిప్లమా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ప్రోగ్రాములు అందిస్తారని,ఇటువంటి అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సమస్త కడప కొప్పర్తి పారిశ్రామిక వాడ నుంచి విజయవాడకు తరలించడందుర్మార్గమన్నారు. అసలే కరువుతో అల్లాడుతున్న రాయలసీమలో భారీ పరిశ్రమల లేక ఉద్యోగాలు లేక ఈ ప్రాంత యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రనన్నారు .జిల్లాయువతలో స్కిల్ నైపుణ్యాలను కాలరాయొద్దని ఆయన కోరారు. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాకు, రాయలసీమకు తీవ్ర ద్రోహాన్ని తలపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.రాయలసీమకు మంజూరైన వాటిని ఇతర ప్రాంతాలకు తరలించొద్దు... గతంలో అనేకమైన టువంటివి, యూనివర్సిటీలు అలాగే అనంతపురంనకు వచ్చిన ఎయిమ్స్ వంటి సంస్థలను రాయలసీమ నుంచి వేరే ప్రాంతాలకు మార్చుకు న్నారన్నారు. ఇక్కడి యువతకు బంగారు భవిష్యత్ ను అందించే ఎం ఎస్ ఎం ఈ శిక్షణా కేంద్రాన్ని తీసుకెళ్లి పోవడం చాలా బాధాకర మన్నారు.ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పులివెందుల మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే అది వద్దు అని చెప్పి లేఖ రాసి తిరస్కరించడం చాలా బాధాకరమన్నారు. అలాగే కర్నూలులో హైకోర్టుకు స్థల సేకరణ అయిపోయి, పనులు ప్రారంభ దశలో ఉంటే గతంలో కోర్ట్ కెళ్ళి స్టే తీసుకువచ్చారని, అదే హైకోర్ట్ ని కర్నూలు లో లేకుండా తరలించుకోవడం ఎంతవరకు సమంజస మన్నారు. వేలమందికి యువతకు ఉపయోగపడే, రాయలసీమకు ఒక వరం లాంటి న్యాయ విశ్వ విద్యాలయాన్ని, శంఖు స్థాపన జరిగి పనులు ప్రారంభమైన దానిని కర్నూలు నుంచి అమరావతికి తరలించడం ఎంతవరకు న్యాయమన్నారు. కొత్తగా వచ్చే వాటిని అమరావతిలో పెట్టుకోండే గాని, కేవలం మీ స్వార్థం కోసం, ఈ ప్రాంత ప్రజలమనోభావాలు దెబ్బతినేలా ఈ ప్రాంతానికి వచ్చిన వాటిని అమరావతికి తరలించకుండా ఇక్కడనే ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని, దాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.దయవుంచి ఎంఎస్ ఎంఈ ట్రైనింగ్ కేంద్రాన్ని, పులివెందుల మెడికల్ కళాశాల కొనసాగింపు, హైకోర్ట్ న్యాయ విశ్వవిద్యాలయంను పనులు ప్రారంబించిన చోటే కర్నూలు లోనే ఏర్పాటు చేయాలని ఆ హన్యన కోరారు.రాయచోటి లో యూనివర్సిటీని త్వరగా ఏర్పాటు చేయాలి... కొత్తగా ఏర్పడిన ప్రతి జిల్లా లోనూ విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రాయచోటి లో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు వంద ఎకరాల భూమిని సేకరించి ప్రభుత్వానికి అప్పచెప్పడం జరిగిందని, త్వరగా రాయచోటిలో యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.రాయల సీమ వెనుకబాటు తనాన్ని గుర్తెరిగి,– రాయలసీమ ప్రాంతంలో ఇదివరకే మంజూరు అయిన వాటిని తరలించడం సమంజసం కాదన్నారు.ఏదైనా అభివృద్ధి జరగాలన్నా,ఏదైనా కేటాయించాలన్నా రాయల సీమ కు అధికంగా కేటాయిస్తేనే ఈ ప్రాంతం బాగుపడే అవకాశం ఉంటుందన్నారు.ఈ ప్రాంతంలో ఉన్నవాటిని తరలించేదాని కన్నా కొత్తగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.తిరుమల విషయంలో కూడా భక్తులు,ప్రజల మనోభావాలు ను అవమానపరిచే విధంగా వ్యవహరించి, ఈ టాపిక్ ను ఆ రకంగా తీసుకెళ్లి, ఆ ముసుగులో తరలించే పనులను చేపట్టడం మంచి పనులు చేయక, రాజకీయాలు చేయడం మంచి పరిణామం కాదని ఆయన హితవు పలికారు.రాబోయే రోజుల్లో అభివృద్ధి పనుల తరలింపు విషయాలే పెద్ద సెంటిమెంట్ గా మారి రాయలసీమ నుంచి శాస్వితంగా చంద్రబాబును బహిష్కరించే రోజు వస్తుందన్నారు. దయవుంచి రాయలసీమకు వచ్చిన వాటిని అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# మన ఓబులవారిపల్లి వెంకట్ రెడ్డి.. హైదరాబాద్ లో దొరికాడంటా మామ

**మామ మన వెంకట్ రెడ్డి.. ఇసిక దోపిడీలోనే 2, 566 కోట్లు... స్వాహా చేశారంట మామ.**

**ఏపీ ఏసీబీ దూకుడుకి.. హైదరాబాద్‌లో గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి అరెస్ట్.**

**హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన గనులు శాఖ డైరెక్టర్ ఏపీఎండిసి ఎండి.. “వెంకట్ రెడ్డి” నీ..**

**ఏపీ ఏసీబీ వాళ్లు విజయవాడకు తరలించడం జరిగినది.**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లికి చెందిన వ్యక్తి వైఎస్ఆర్సిపి లో గనుల శాఖ మరియు ఏపీఎండిసి ఎండిగా చలామణి అవుతూ ఎన్నో వేల కోట్లకు అవినీతిపరుడుగా ముద్ర వేసుకున్న ఆయనపై కేసు నమోదు చేసిన ఏసీబీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గనులశాఖ డైరెక్టర్‌గా పనిచేసిన వెంకటరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి 9.30 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు. ఈ నెల 11న గనుల శాఖాధికారుల ఫిర్యాదుతో వెంకటరెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలోని సెక్షన్లతో పాటు ఐపీసీలోని నేరపూరిత మోసం,నేరపూరిత కుట్ర తదితర సెక్షన్ల కింద అభియోగాలు ఉన్నాయి. ఆయన కోసం ఏసీబీ టీమ్‌లు రంగంలోకి దిగాయి.. చివరికి హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారుఏసీబీ నమోదు చేసిన కేసులో వెంకటరెడ్డి ఏ1గా.. అనిల్ ఆత్మారామ్ కామత్, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ (జేపీవీఎల్) ప్రతినిధి ఏ2గా ఉన్నారు. పి.అనిల్‌కుమార్, ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధి ఏ3, ఆర్.వెంకట కృష్ణారెడ్డి, జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రతినిధి ఏ4గా ఏసీబీ కేసు నమోదు చేసింది. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ (జేపీవీఎల్) ఏ5గా.. ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ ఏ6గా చేర్చారు. జీసీకేసీ ప్రాజెక్ట్స్ అండ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏ7లతో పాటు ఇతరులు నిందితులుగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక విధానంలో ఏకంగా రూ.2,566 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ దర్యాప్తులో తేలింది. కీలక ఆధారాలు లభించడంతో ఆయన్ను అరెస్టు చేశారు. ఇటువంటి వారికి శిక్ష పడితే మరి ఎవ్వడు కూడా అవినీతికి పాల్పడకుండా భయపడే విధంగా శిక్ష వేయాలని ప్రజలు విశ్లేషకులు ప్రభుత్వాన్ని కోరుతూ తెలియజేస్తున్నారు..

## శ్రీశ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న ఇంచార్జ్ ముక్కా వారి కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**- పాత చిట్వేలి గ్రామంలో పర్యటించి ప్రతి వీధికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన.. “అన్నపూర్ణాదేవి”.. ముక్కా వరలక్ష్మి వారు**



ఇండియన్ ఎక్స్ ప్రెస్ జోనల్ ఇంచార్జ్ శంకర్ రాజు సెప్టెంబర్ 27 అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలం పాత చిట్వేలి గ్రామం లోని అతి పురాతనమైన దేవస్థానమైన శ్రీశ్రీ భద్రకాళి అమ్మవారి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు ఆలయల ఆవరణలో పలు సమస్యలు గ్రామ ప్రజలు తెలుపుగా,ఆలయంలో సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి “అన్నపూర్ణాదేవి” ముక్కా వరలక్ష్మి , వారి తనయుడు “డేర్ అండ్ డైనమిక్ యూత్ లీడర్” ముక్కా సాయి వికాస్ రెడ్డి , వారి సతీమణి” ఝాన్సీ లక్ష్మీబాయి “ముక్కా శిరీష రెడ్డి , రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్.. అనంతరం వీరిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ వారు ,ఈ కార్యక్రమంలో పాత చిట్వేలి గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.




## చిన్నపిల్లల అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జనసముద్రం న్యూస్ గాలివీడు, సెప్టెంబర్ 27: చిన్నపిల్లలపై అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు బి దుర్గేశ్వర రాజు పేర్కొన్నారు. గాలివీడు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రుల నిరక్షరాస్యత కారణంగా చాలామంది పిల్లలు బాల కార్మికులు గా మారుతున్నారు. చదువుకునే సమయంలో ఎక్కడైనా బాల్య వివాహాలకు పాల్పడితే అది .కారులకు, ఉపాధ్యాయులకు లేదా 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు.

## లక్కిరెడ్డి పల్లెలో జనసేన ప్రాయశ్చిత్త దీక్ష



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనస ముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 పవిత్రమైన తిరుమల లడ్డూ అపవిత్రమైన నేపథ్యంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదలపవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీ ుభావంగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో, అన్ని మండలా ల్లో ఏడు రోజులపాటు జరిగే ఆలయ శుద్ధి కార్యక్ర ్మాల్లో భాగంగా రేపు అనగాశనివారం ఉదయం 9 గంట లకు లక్కిరెడ్డిపల్లె మండలంలో వెలసిన శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ శుద్ధి, ప్రత్యేక పూజలు నిర్వహించాలని పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మండల జనసేన , తెలుగుదేశం ,బీజేపీ, కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి పూజ కార్యక్రమంను విజయవంతం చేయాలని లక్కిరెడ్డిపల్లి మండల జనసేన ఇన్చార్జి నిమ్మనపల్లి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు



## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండాది జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

జనసముద్రం న్యూస్, మాచర్ల రూరల్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 27.ఈనెల 23వ తేదీన బాపట్ల జిల్లా పిట్లవారిపాలెం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఎస్ జి ఎఫ్ 68వ ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ అండర్ 19 సెలెక్షన్ జరిగాయి. ఈ సెలక్షన్ కు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యొక్క సెలక్షన్ లో మండాది జెడ్పిహెచ్ఎస్ స్కూల్ కి చెందిన పదవ తరగతి విద్యార్థి టి.వీరాంజనేయులు ఎంపికై నాడు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగరాజ కుమారి విద్యార్థిని ని ప్రత్యేకంగా అభినందించి స్కూలుకి ,రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ పిఈటి బి. వేణుగోపాలరావు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 28 సెప్టెంబర్,2024

# కడపలో.. "దేవర సినిమా".. ఫ్యాన్ షోలో అపశృతి..!!

**- ఎన్టీఆర్ అభిమాని "మస్తాన్ మృతి" రాజా థియేటర్లో యాజమాన్యానికి, ఫ్యాన్స్ కి మధ్య గొడవలు..!!**
**- మా కుటుంబాన్ని.. "జూనియర్ ఎన్టీఆర్ ఆదుకోవాలని".. కుటుంబ సభ్యులు కోరుతున్నారు..!!**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 27 జనసముద్రం న్యూస్
కడప జిల్లా లోని దేవర సినిమా ఫ్యాన్స్ షో లో అపశృతి చోటుచే సుకుంది.. కడప జిల్లా కేంద్రంలోని రాజా థియేటర్లో జరిగిన ఘర్షణ అనంతరం జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మస్తాన్ మృతి చెందారు.
జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల కోసం కడప రాజా థియేటర్లో ఫ్యాన్స్ షో వేశారు. పెద్ద సంఖ్యలో థియేటర్‌కి చొచ్చుకు పోయారు ఫ్యాన్స్. ఎన్టీఆర్ అభిమానులను కట్టడిచేసేందుకుథియేటర్‌యాజమాన్యం ప్రయత్నించింది. దీంతో థియేటర్ యాజ మాన్యంపై ఎన్టీఆర్ అభిమానులు దాడికి దిగారు. ఘర్షణలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మస్తాన్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.
గొడవ అనంతరం ఇంటికి వెళ్లిన మస్తాన్... కాసేపటికి మృతిచెందాడు. మస్తాన్‌ది చింతకొమ్మదిన్నె మండలం జమాల్‌పల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు

# చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలపై అవగాహన సదస్సు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి,
గాలివీడు,సెప్టెంబర్ 27:
గాలివీడు గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల శుక్రవారం నాడు REDS సంస్థ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైజూ థామస్ వారిచే సమాజంలో చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి ఎస్ డబ్ల్యూ భారతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చిన్న పిల్లలపై అఘాయిత్యాలు మరియు బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని అలాగే బాల కార్మికులు కూడా ఎక్కువ అవుతున్నారని వివాహము చేయాల్సిన కనీస వయస్సు ఆడవారికి 18 సంవత్సరాలు మగవారికి 21 సంవత్సరాలు ఉండాలి అని తెలుపుతూ మీ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా చదువుకునే వయసులో పాఠశాలకు వెళ్లకుండా పనులకు వెళ్లిన అధికారులకు గానీ మీ ఉపాధ్యాయులకు గాని లేదా 1098 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు, అదేవిధంగా పాఠశాల విద్యార్థినిల దగ్గర బాల్య వివాహాల నిషేధ ప్రతిజ్ఞ చేయించి బాల్య వివాహ రహిత భారత దేశంగా తీర్చిదిద్దాలని తెలిపారు,
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లిక్సన్ పాల్ కోర్డినేటర్ రేవతిREDS సంస్థసభ్యులుభారతి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , శిరీష ,అక్తర్ ,కుసుమ ,పవన్ నాయక్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో మంత్రి కుమారుని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన మదన్మోహన్



లక్కిడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27
మండలంలోని టిడిపి కార్యాలయంలో రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల నాగిరెడ్డి జన్మదిన వేడుకలను మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మధ్యలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారునాన్నలాగానే చదువులోను, వ్యక్తిత్వంలోనూ చాలా ఉన్నతమైన భావాలను, సహాయం చేసే గుణం, చిన్నప్పటి నుంచి కలిగి ఉండడం, మండిపల్లి వారి రక్తంలోనే ఉంది అని కొనియాడారు
ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు, కొండూరు వెంకటరామరాజు, కావలి ఆంజనేయులు, ఆదిమూలం చంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రకాశం జిల్లాలో విద్యుత్ శాఖ బదిలీలు



దొనకొండ సెప్టెంబర్ 27 జన సముద్రం:
సాధారణ బదిలీలో భాగంగా పొదిలి సబ్ డివిజన్ నందు డి ఈ గా DEE హరి బాబు బాధ్యతలు స్వీకరించారు అదేవిధంగా దర్శి డివిజనల్ నందు P. శ్రీనివాసులు EE గాబాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో దొనకొండ AE, నాగూర్ షరీఫ్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# భవిత పాఠశాల నందు ఘనంగా జరిగిన పూర్ణేష్ జన్మదిన వేడుక





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 27,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.
కారంపూడి మండల భవిత పాఠశాల నందు ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.శంకర్ రావు, సౌజన్య ల పుత్రుడు పూర్ణేష్ యొక్క పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగినవి. ఎంఈఓ1, ఎంఈఓ2 లు, పెద్దలు ఈ వేడుకలలో పాల్గొని పూర్ణేష్ కి శుభ ఆశీస్సులు అందించారు. పూర్ణేష్ తల్లిదండ్రులు భవిత పాఠశాల విద్యార్థులకు భోజనాలు అందించడం తో పాటు పాఠశాలకు అవసరం అయిన మూడు ట్యూబ్ లైట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 కాంతారావు , ఎంఈఓ2 రవికుమార్ , భవిత పాఠశాల అధ్యాపకులు గోపవరపు మల్లిఖార్జునరావు, యన్. మాధవి, సిఆర్పీలు పాల్గొన్నారు.

# అక్టోబరు 24 వరకు తిరుపతిలో ఆంక్షలు: ఎస్పీ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 27, తిరుపతి.
తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 27నుండి అక్టోబరు 24 వరకు(నెలరోజులపాటు) ఆంక్షలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ తిరుమల పర్యటన దృష్ట్యా జిల్లాలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమల్లో ఉందని తెలిపారు. శుక్రవారం పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలకు పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు. ర్యాలీలు, సభలు, భేటీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.

# టీడీపీ "క్రియాశీలక సభ్యత్వం, నమోదు కార్యక్రమం" విజయవంతం చేద్దాం, పామిడి టీడీపీ నాయకులు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 ( పామిడి ) పామిడి పట్టణం, గుంతకల్లు నియోజకవర్గం టీడీపీ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు మరియు పామిడి మండల స్థానిక నాయకుడు, సమన్వయ కర్త ఆర్ ఆర్ రమేష్ సూచనల మేరకు ఈరోజు పామిడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పామిడి పట్టణ మరియు మండల టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు మరియు వార్డు ఇన్చార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జ్ లు క్లస్టర్ ఇంచార్జ్ లతో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా పామిడి పట్టణ మరియు మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రియ సభ్యత్వం అక్టోబర్ 1వ తారీకు నుండి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, అందరు కలిసికట్టుగా ఉండి క్రియ సభ్యత్వం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని అలాగే సభ్యత్వ నమోదు యొక్క లాభాలను, ప్రతి వార్డులలో, గ్రామాల్లో, పట్టణాల్లోని వార్డులైతే నేమి ప్రజలకు క్రియ సభ్యత్వం ని గురించి తెలియజేసి వారిని ఉత్తేజపరిచి సభ్యత్వ నమోదులో వారిని భాగస్తులు చేయాలని, ఈ సందర్భంగా ప్రతి ఒక్క నాయకుడు బూత్ ఇంచార్జ్, మరియు వార్డు ఇన్చార్జ్, మరియుక్లస్టర్‌యూనిట్ ఇన్చార్జిలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముసల్ రెడ్డి బొల్లు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ నారాయణస్వామి గౌసేపీరా దాసరి లక్ష్మీకాంతమ్మ పామిడి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మకంతో నన్ను గెలిపించిన..... ప్రజల ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నాది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.27.
రూరల్ మండలం లింగవరంలో ఇది మంచి ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము....
నేను వచ్చింది ప్రజలకు సేవ చేయడానికే తప్పు....అధికారం అనుభవించడానికి కాదు.....
నమ్మకంతో నన్ను గెలిపించిన.....ప్రజల ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నాదనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.నేను వచ్చింది ప్రజలకు సేవచేయడానికేతప్ప....అధికారంఅనుభవించడానికి కాదనీ ఆయన స్పష్టం చేశారు.
గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పాల్గొన్నారు.
ముందుగా గ్రామ పొలిమేరలో ఎమ్మెల్యే రాముకు గంగిరెద్దుల నృత్యాలతో గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరంగ్రామ సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాము..... గ్రామంలోని కోల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము..... వందరోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మంచి పనులను వివరించారు.
అనంతరం సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..... అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు హామీల అమలు దిశగా ముందుకు వెళుతున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ లాంటి మంచి కార్యక్రమాలను రద్దు చేసిందని...... సీఎం చంద్రబాబు ప్రభుత్వం,ప్రజల ఆస్తులు దోచుకునే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేసి.... ప్రజలకు మంచి చేసే పథకాలపై సంతకాలు చేశారని ఎమ్మెల్యే రాము అన్నారు.
ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలులో ఉంటే లింగవరం గ్రామంలోని భూముల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిన మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని..... ప్రజలకు తెలియకుండానే వారి ఆస్తులు దోచుకునే వాడన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు కనీస గౌరవం ఇచ్చేది కాదని ....ఆఖరుకి నెల నెలా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదనీ....ఇప్పుడు పరిస్థితులు మారాయనీ ప్రజల సమస్యలపై అధికారులు కూడా స్పందిస్తున్నారంటే పాలనలో ఎంత మార్పు వచ్చిందో అర్థం అవుతుందన్నారు.వరద విపత్తులో 15రోజులుసీఎంచంద్రబాబుఎంతోకష్టపడ్డారనీ.
.ప్రతి చిన్న విషయంపై దృష్టి పెట్టడంతో ప్రజలకు ఎంతోకష్టంనష్టంతప్పిందన్నారు.గుడివాడనియోజకవర్గంలో వందరోజుల్లో అనేక విజయాలు సాధించామని.... భవిష్యత్తులో ప్రజల సహకారంతో మరిన్నికార్యక్రమాలువిజయవంతంగానిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే రాము మరియు ఎన్డిఏ కూటమినేతలకు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావూలూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడువాసేమురళి,తాసిల్దార్‌వి.రామకోటేశ్వరరావు, ఎండిఓ ఏవి రమణ, టిడిపి నాయకులు కాటూరి జాన్ శ్యామ్యూల్,చెవూరు జగన్మోహనరావు, చిరంజీవి రెడ్డి, గాదిరెడ్డి చిన్నబాబు, పెనుబోలు శ్రీను, కంచర్ల సుధాకర్, మార్క్ రాజ్‌మండపాటి గోపాలస్వామి,, బర్మా తారక రామారావు, గంధం రంగబాబు, కాటూరి ఏసు పాదం, కలపాల మాణిక్యాలరావు,చొప్పరలోకేష్‌ప్రసాద్,కొప్పులకోటయ్య,కొత్తకోటనాగరాజువసంతవాడ దుర్గారావు, కైలారంజిత్‌కుమార్,పలుప్రభుత్వశాఖలఅధికారులు. .ఎన్డీఏ కుటుంబ పార్టీల నాయకులు... గ్రామస్తులు పాల్గొన్నారు.

# 4 కేటగిరీల్లో మద్యం షాపులు...జనాభా ఆధారంగా శ్లాబుల వర్గీకరణ

**- ఫీజుగా రూ.50 లక్షలు, 55, 65, 85లక్షలు**
**- 50 లక్షల శ్లాబు పరిధిలో...ఎక్కువ షాపులు తిరుపతి జిల్లాలో అత్యధికంగా 264.. మొత్తం షాపులు 3,736..ఇందులో గీత కార్మికులకు 340**



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 27, అమరావతి.
నూతన మద్యం పాలసీ విడుదలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం సిద్ధమైంది. నేడో రేపో నోటిఫికేషన్ జారీ చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,736 షాపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందులో 340 షాపులను కల్లు గీత కార్మికులకు కేటాయించింది. మిగిలిన 3,396 షాపులను లాటరీ విధానంలో కేటాయిస్తారు. జనాభా ఆధారంగా లైసెన్స్ ఫీజులకు నాలుగు శ్లాబులను ఎక్సైజ్ శాఖ రూపొందించింది. 10 వేల మంది లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.50 లక్షలు లైసెన్సు ఫీజుగా చెల్లించాలి. 10 వేలు దాటి 50 వేల మంది వరకు రూ.55 లక్షలు.. 50 వేలు పైబడి 5 లక్షల మంది వరకు ఉన్న చోట్ల రూ.65 లక్షలు.. 5 లక్షల మందికిపైగా ఉన్న ప్రాంతాల్లో రూ.85 లక్షలను ఫీజుగా నిర్ణయించారు. ఈ ఫీజులను ఏడాదిలో ఆరు విడతల్లో చెల్లించే వెసులుబాటు వ్యాపారులకు కల్పిస్తున్నారు. ఏటా 10 శాతం పెంచుతారు. రూ.50 లక్షల శ్లాబు పరిధిలోనే ఎక్కువ షాపులు (1,310) ఉన్నాయి. రూ.55 లక్షల శ్లాబులో 1,032, రూ.65లక్షల పరిధిలో 1,119, రూ.85 లక్షల పరిధిలో 275 దుకాణాలు ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే తిరుపతి జిల్లాలో అత్యధికంగా 264 షాపులున్నాయి. వాటిలో 24 గీత కార్మికులకు కేటాయించారు. తర్వాతి స్థానం పశ్చిమ గోదావరి జిల్లాది (225). అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 37 షాపులు, పార్వతీపురం మన్యంలో 58 షాపులు ఉన్నాయి. మద్యం షాపుల పనివేళలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటాయి. అలాగే మొత్తం షాపులను ప్రభుత్వం రెండు విధాలుగా వర్గీకరించింది. 3,736లో గీత కులాలకు కేటాయించిన 340 షాపులకు విడిగా నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. మిగిలిన 3,396 షాపులకు శుక్రవారం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. వచ్చే నెల మొదటివారంలోగా ఈ పాలసీని అమల్లోకి తీసుకురావాలని ఎక్సైజ్ శాఖ సంకల్పించింది. అప్పటివరకూ ప్రభు త్వ మద్యం షాపులు కొనసాగుతాయి. ఆ తర్వాత గీత కార్మికులకు కేటాయించిన 340 షాపులకు మరో నోటిఫికేషన్ ఇస్తారు. ఎలైట్ షాపులకు కూడా ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.


**మూడు సవరణలు**


మద్యం పాలసీపై నియమించిన కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసుల్లో ప్రభుత్వం మూడు సవరణలు చేసింది. క్వార్టర్ సీసా కనీస ధరను రూ.వందకు సిఫారసు చేయగా దానిని రూ.99కి మార్చింది. ఎలైట్ షాపులను నగరాల్లో ఏర్పాటుచేయాలని సిఫారసు చేయగా తిరుపతిని మినహాయించింది. గీత కార్మికులకు 10 శాతం షాపులను సిఫారసు చేయగా దానిని గీత కులాలుగా మార్చింది.

**సెబ్ రద్దుపై ఆర్డినెన్స్ జారీ**

గత ప్రభుత్వం కొత్తగా సృష్టించిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)ను పూర్తిగా రద్దుచేస్తూ గవర్నర్ గురువారం ఆర్డినెన్స్ జారీచేశారు. సెబ్ ఏర్పాటుచేసిన గత ప్రభుత్వం.. కొన్ని అధికారాలను ఎక్సైజ్‌తో పాటు సెబ్‌కు కూడా ఇచ్చింది. ఇటీవల ఎక్సైజ్ శాఖను పునర్వ్యవస్థీకరించడంతో ఎక్సైజ్ చట్టంలో సెబ్‌కు అధికారాలు, సెబ్ అనే పేరును తాజా ఆర్డినెన్స్‌లో తొలగించారు. కాగా.. మద్యం షాపులకు సంబంధించి మరో ఆర్డినెన్స్ జారీ కావలసి ఉంది. గతంలో మద్యం వ్యాపారం ప్రభుత్వ లేదా ప్రైవేటు అని చట్టంలో ఉండేది. వైసీపీ ప్రభుత్వం ప్రైవేటును పూర్తిగా తొలగించింది. దీంతో ఇప్పుడు కొత్త పాలసీ ఇవ్వాలంటే చట్టంలో మళ్లీ ప్రైవేటును చేర్చాలి. ఈ ఆర్డినెన్స్ కోసం ఇటీవల రాజ్‌భవన్‌కు పంపిన ఫైలులో కొన్ని పొరపాట్లు ఉండడంతో గురువారం వాటిని సవరించి మళ్లీ పంపారు. ఆ ఆర్డినెన్స్ జారీ కాగానే పాలసీకి నోటిఫికేషన్ ఇస్తారు.

# 1వ వార్డు లోని 76వ బూత్ లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 27, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.
పట్టణంలోని ఒకటో వార్డులోని 76వ బూత్ లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వార్డు ప్రజలకు వివరించారు. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారని 76వ బూత్ కన్వర్ మునిని రమేష్ తెలియజేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఏపీ టూరిజం సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గంప్రతినిధి) ద్వారక తిరుమల, సెప్టెంబర్ 27: స్వచ్ఛ భారత్ నిర్వహించాలని బాపు కలను నెరవేర్చి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమానికి శ్రీవారి కొండపై ఏపీ టూరిజం హాల్ నందు శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ టూరిజం సీఈవో సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటి పరిసరాలు స్వచ్ఛత పరిశుభ్రత పై ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలో జిల్లా మేనేజర్ ఎస్ పట్టాభిరామన్, దేవాలయ ఏఈఓ నటరాజ్, మండల స్పెషల్ ఆఫీసర్ నెహ్రూ, స్టేట్ వెల్ సీఈఓ కేఎస్ ప్రభాకర్




రావు, ఎమ్మార్వో సుబ్బారావు, ఎండిఓ, జడ్పిటిసి సామ్యేలు, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత సతీష్, ఎంపీటీసీ 1.రుద్ర సూర్య కళవెంకట శివాజీ, ఎంపీటీసీ టు.పెద్దిరెడ్డిరమ్యకుసుమ నాగేశ్వరరావు,



ఏపీటూరిజంకాంట్రాక్ట్‌బేసిక్‌ఉద్యోగస్తులు.సంబంధిత అధికారులు. స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పి. డి .ఎస్ .యు ఆధ్వర్యంలో కుల నిర్మూలనపై అవగాహన సదస్సు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 సత్యశోధకు సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుల వ్యవస్థ నిర్మూలపై PDSU ఆద్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ 1872 వ సంవత్సరంలో సావిత్రిబాయి పూలే -జ్యోతిబాపూలే సత్యశోధకు సమాజ్ నీ స్థాపించారని తెలిపారు. ప్రజలందరూసమానత్వంకోసంపోరాడాలనితెలిపారు . విద్యార్థులు ఐక్యమత్యంగా ఉండాలని తెలిపారు.




భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే- జ్యోతిబాపూలే లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



కుల వివక్ష, కుల నిర్మూలనకి వ్యతిరేకంగా ప్రజలు విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోవిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# శక్తి డెయిరీ పాల ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి..

**- శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య...**
**- నాణ్యతకు నమ్మకానికి మారుపేరు శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు..**

హన్మకొండ, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27: శక్తి డెయిరీ పాల ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు.శక్తి మిల్క్ పార్లర్ ను వరంగల్ ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా హనుమకొండ పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ లో శక్తి మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు.అనంతరం శక్తి డెయిరి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా శక్తి డెయిరీ



పాలఉత్పత్తులునిలుస్తున్నాయని,వినియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు తెలిపారు.శక్తి మిల్క్ పార్లర్ ను శక్తి డెయిరీ వరంగల్ ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా హనంకొండ్ పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లోర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.శక్తి



డెయిరీ అన్ని రకాల పాలు ,పెరుగు,నెయ్యి, పన్నీరు, దుద్ పేడ, మిల్క్ కేక్,లస్సీ ,బటర్ మిల్క్, బాదం మిల్క్, బాసుంది,కోవా ఉత్పత్తులు స్వచమైన,నాణ్యత ప్రమాణాలతోతయారుచేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లర్స్ మేనేజర్ డీ.జాన్సన్,మార్కెటింగ్ టీం,పార్లర్ నిర్వహకులు బాబు రావు,శక్తి డైయిరీ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేస్లాపూర్ లోని నాగోబా ఆలయాన్ని దర్శించుకుని ప్రభుత్వ ఆశ్రమాన్ని సందర్శించిన ఆత్రం సుగుణక్క తెలంగాణ రాష్ట్ర మహిళ కమీషనర్ చైర్పర్సన్ నేరెళ్ల శారద



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 ఇంద్రవెల్లి మండలం లోని నాగోబా ఆదివాసీల ఆరాధ్యదైవం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క తో కలిసి నాగోభ ఆలయ గర్భగుడిలో నాగోబా దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



ఎలాంటి విపత్తులు, కరువులు సంభవించకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, అందరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నాగోబా దేవతను కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆదివాసీ పెద్దలు వారికి శాలువాతో సన్మానించి, ఆలయ చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు. కేస్లాపూర్ప్రభుత్వఆశ్రమఉన్నతపాఠశాలనులితెలం

గాణ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు.
కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్కతో కలిసి పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థినులతో ముచ్చటిస్తు పాఠశాల అధ్యాపకుల ప్రవర్తన, బోధనా విధానం, హాస్టల్ వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌రూమ్‌లు,వంటశాల,టాయిలెట్స్‌లను పరిశీలించారు.
బాలికలు,మహిళలకు సమస్యలు వస్తే మహిళా కమీషన్ దృష్టికి ఎలా తీసుకురావా లో అవగాహన కల్పించేలా చైర్ పర్సన్ నేరెళ్ళ శారద విద్యార్థినీ లకు పలు సూచనలు చేశారు.పాఠశాలనుపరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నఉపాధ్యాయులనుచైర్‌పర్సన్‌శారద అభినందించారు. సమస్యల పై ఫిర్యాదు చేయడం కోసం మహిళా కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 9490555533 ను విద్యార్థులకు ఇచ్చారు.
ఈకార్యక్రమంలోమహిళాకమీషన్‌సభ్యురాలుఈశ్వరి భాయి,సిబ్బందిపాల్గొన్నారు.

# మాచర్ల రామయ్య మృతిలిబాధాకరం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రమేష్

మునగాల ప్రతినిధి 27 (జనసముద్రం న్యూస్): మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన బుర్రకథ కళాకారుడు,గ్రామవెలుగు నాట్యమండలి సీనియర్‌కళాకారుడు,రేపాలశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ మాచర్ల రామయ్య(80) గురువారం మరణించారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికల రమేష్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే పల్లె కళల పట్ల మక్కువ కలిగిన మాచర్ల రామయ్య బుర్రకథలు,పల్లె పాటలు, పద్యాలు పాడుతూ కళా ప్రదర్శనలు ఇచ్చేవారని ఆనాటి తరం వారు చెబుతున్నారు.సొంతంగా పల్లె పాటలు రాసి రచయితగా కూడా గుర్తింపు పొందారని, గ్రామంలో జరిగే ఏ సామాజిక కార్యక్రమమైనా చురుగ్గా పాల్గొనిపాట,మాటలతో అందరినీ ఆకట్టుకునేవారని, అలాగే ప్రసిద్ధ తెలంగాణ మాండలిక రచయిత క్రీ.శే.కె.ఎల్ రావు స్థాపించిన గ్రామ వెలుగు నాట్యమండలిలో సభ్యునిగా ఉంటూ అనేక నాటక ప్రదర్శనలు ఇస్తూ కళామతల్లికి తన సర్వస్వం అర్పించి,గ్రామంలో ఎందరినో కళాకారులుగా



తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు.ఒక మంచి కళాకారుని గ్రామం కోల్పోయిందని ఆయన మృతిపై గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెదవాడ కిష్టయ్య శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గండు జితేందర్ గౌడ్ వట్టికూటి శ్రీనివాస్ వరికల చంద్రయ్య , ఆలగడప రమేష్ , చిట్యాల ప్రపంచం రెడ్డి , మెరుగు గుమ్మడి జిల్లే పెల్లి గోపయ్య సోమపంగు పాపారావు మెరుగు ముత్తయ్య గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు

# పామిడి లో ఘనంగా హజరత్ సయ్యద్ ఖాదర్ వలి మదని రహమతుల్లా అలైహి ఉర్సే షరీఫ్,వేడుకలు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 ( పామిడి ) పామిడి పట్టణం లో ఘనంగా హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా మదని (ర.అ) వారి ఉరుసు గత 78 సంవత్సరముల నుండి పామిడి గ్రామం నందు ఉరుసు జరుగుచున్నది. హిందూ, ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో నాటి నుండి నేటి వరకు తమ కోరికలు నెరవేరుటకు పూజలు జరుపుచుండుట అందరికీ తెలిసిన విషయమే. ఈ మహనీయుని ఉరుసు వేడుకలు "అల్హాజ్ మౌలానా ఫజ్లూర్ రహ్మాన్" ఆధ్వర్యంలో మహా వైభవంగా జరిగాయి. గంధం ,ఉరుసు మరియు జియరతే (షంషీర్ ) వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు పామిడి స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్ మరియు టిడిపి కార్యకర్తలు మరియు హిందూ ముస్లింలందు ఐక్యతతో స్వామి దర్శనం చేసుకొని అన్నదానంలో పాల్గొన్నారు రాత్రి 9.30 గంటలకు బయాన్ ప్రోగ్రాం జరుగును.ఇందుకు ముఖ్య అతిథులుగా హజ్రత్ అల్లామా



మౌలానా హఫీజ్ ఓ ఖారి ఖలీలుర్ రహ్మాన్ సాహెబ్ , హజ్రత్ అల్లామా మౌలానా హఫీజ్ ఓ ఖారి సబీర్ హుస్సేన్ సాహెబ్ మరియు హజ్రత్ అల్లామా మౌలానా హఫీజ్ ఓ ఖారి సద్దాం హుస్సేన్ సాహెబ్ మరియు ఇతర మత పెద్దలు విచ్చేయనున్నారు.మిన్ జానిబ్ ఈ కార్యక్రమం లో హిందూ, ముస్లిం లు అన్ని రకాల మత పెద్దలు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు సమైక్య కార్యక్రమం




జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 27, ఉమ్మడి గుంటూరు జిల్లా. 27.9.2024 అనగా శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రథమ మహాసభ అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) ఆధ్వర్యంలో జరిగింది. వరద బాధితులకు నష్టపోయిన ప్రతి కుటుంబానికి 30 వేల రూపాయలు ఇవ్వాలి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఇల్లు లేని ప్రతి పేదవారికి పక్కా గృహాలు కట్టించి ఇవ్వాలి, అదేవిధంగా వరికపూడిశెల ప్రాజెక్టు లక్ష ఎకరాలు భూమికి సాగునీటి సమస్యను త్వరగా పరిష్కరించాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, మైనార్టీ కార్పొరేషన్లు త్వరగా అమలయ్యేలా చూడాలి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు వున్నం రత్నం, ఉపాధ్యక్షులు గూడా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శి కోమాటి మణికంఠేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, 8 మంది కమిటీ సభ్యులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహణ

జనసముద్రంనన్యూస్ దుర్గి మండలం, సెప్టెంబర్ 27. దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలో వెలిసిన శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించి, అమ్మవారిని అలంకరించారు. శుక్రవారం అమ్మవారికి ఇష్టమైన రోజు అని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. తెల్లవారుజాము నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ



నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లి అని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

# పేకాట స్థావరం పై ఎస్సై సుధీర్ బృందం మెరుపు దాడి 11 మంది అరెస్ట్



(జనసముద్రం ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గ ప్రతినిధి) ద్వారకాతిరుమల, సెప్టెంబర్ 27: ద్వారకాతిరుమలమండలం పంగిడిగూడెం గ్రామం శివారులో పేకాట స్థావరంపై ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు.




దాడుల్లోపేకాట ఆడుతున్న 11 మంది పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6. సెల్ ఫోన్లు. 15వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు. ద్వారక తిరుమల ఎస్సై సుధీర్ తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్ధికసాయం

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:27) 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్లో నివసించే రఘు(51) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.
వాసుదేవరావు, సంతోష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రక్తహీనత పై అవగాహన





జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 ఐటీడీఏ పీవో ఉట్నూర్ వారి ఆదేశాలు అనుసారము గిరిజన్ పోషణ్ మిత్ర కార్యక్రమం లో భాగంగా ఈరోజు జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమం హాస్టల్ కవ్వాల్ నందు గల గిరిజన బాలికలకు ల్యాబ్ టెస్టులు నిర్వహించడం జరిగింది. బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కలిగించి మరియు వారి యొక్క రక్త శాతమును వారికి తెలియజేయడం జరిగింది.
ఈ వారము నందు 184 రక్తమును నమూనాలను సేకరించి మంచిర్యాల టీ హబ్కు పంపించడం జరిగింది రక్తహీనతతో బాధపడుతున్న బాలికలను గుర్తించి వారి యొక్క పోషణ నందు తగు మార్పులు చేసుకోమని సూచించడం జరిగింది
ఈ కార్యక్రమం నందు వైద్య ఆరోగ్య సిబ్బంది మౌనిక. MLHP..రాంబాబు సూపర్వైజర్.. సత్యం ల్యాబ్ టెక్నీషియన్.. సులోచన. ప్రియాంక ANM ఆశ లీల అదేవిధంగా స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## బీజేపీ చేస్తున్న కుట్రలోని భాగంగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఇంటి పై ఈడీ దాడులు- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

జనసముద్రం (డోర్నకల్ డివిజన్)

డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులను భయపెట్టడానికి,వారి యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బకొట్టడానికి చేస్తున్న కుట్ర ఇది.సోనియా గాంధీని,రాహుల్ గాంధీని కూడా భయపెట్టడానికి నిరంతరం దాడులు చేశారు.కర్ణాటక లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పై కూడా దాడి జరిగింది,దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమి లేదు,బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు,ఎలాంటి చెడ్డ పేరు లేకుండా మంచి వ్యాపారవేత్తగా పేరున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం,సీబీఐ,ఈడీలను ఉపయోగించుకొనిబిజేపీవ్యతిరేకముఖ్యమంత్రులు,మంత్రులపై దాడి చేయిస్తున్నారు,అన్ని రాష్ట్రాలలో ఆర్థికంగా బలపడిన కాంగ్రెస్ నాయకులు,ప్రతిపక్ష నాయకులపై



దాడులు జరుగుతున్నవి,ఇది బీజేపీ మార్క్ రాజకీయానికి ఇది పరాకాష్ట అని అన్నారు.

## జన్నారం మల్టీపర్స్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు





జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 27 మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన మల్టీపర్స్ వర్కర్లకు ఆరోగ్య పరిక్షలు చేసి మందుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ,ఎంపీ ఓ జలంధర్, వైద్య సిబ్బంది సందీప్ ,లక్ష్మి ,కమలాకర్ కల్పన ,లావణ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న బిజెపి నాయకులు

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్27: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గల శుక్రవారం వారసంతలో అక్రమంగా గోవధకు తరలిస్తున్న గోవులను హుస్నాబాద్ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి లావుడియా సంపత్ నాయక్,మండల సోషల్ మీడియా కన్వీనర్ నార్లపురం సత్యం, అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి,అక్కన్నపేట మండలం ప్రధాన కార్యదర్శి సలేంద్ర తిరుపతి, ఎస్టి మోర్చా నాయకులు మోహన్‌నాయక్‌తదితరులుకార్యకర్తలువెంటనే స్పందించి గోవధకు తీసుకు వెళుతున్న గోవులను అడ్డుకొని సిద్దిపేట



జిల్లా కొండపాక గ్రామంలో గల శ్రీ రామదాసు చారిట్రబుల్ ట్రస్ట్ గోశాలకు తరలించారు.

## ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జ్యూట్ బ్యాగులు వాడాలి పురపాలక సంఘ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న




జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్ 27: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సైక్లతాన్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థినులు వారి యొక్క సైకిళ్లతో పురపాలక సంఘ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు సైకిల్స్ మీద ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహం చుట్టూ మానవహారంలా ఏర్పడి స్వచ్ఛతపై, పర్యావరణంపై, చెత్త విభజనపై, ప్లాస్టిక్ నిషేధంపై డ్రాయింగ్ గీసిన చార్ట్ ను ప్రదర్శిస్తూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ కవర్లు నిషేధించి జ్యూట్ బ్యాగులను వాడాలని, చెత్తను తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజలందరి భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, వార్డ్ ఆర్పి,జవాన్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:27:

మండలం లోని పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద లక్ష్మణ్‌బాపూజీచిత్రపటానికి పద్మశాలలిలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు నడిమెట్లరాజన్న,మండలఅధ్యక్షుడువేములరాజగురువయ్య, ప్రధాన కార్యదర్శి భైరి శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి రాయలింగు,పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, రజక సంఘం మాజీ మండల అధ్యక్షుడు మందపెల్లి తిరుపతి, పద్మశాలి సంఘం నాయకులు బోప్పు కిషన్, శంకర్,లచ్చన్న,రవి, మల్లేష్,చందు,మధు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలగోడు పట్టని నరేంద్ర మోడీ ప్రభుత్వం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోరాస్తారోకో

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్27: కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపిప్రభుత్వం అడ్డగోలుగా వంటనూనెలు,పప్పులు ఉప్పులు నిత్యావసర వస్తువులను అడ్డగోలుగా నిల్వలను చేసి అడ్డు అదుపు లేకుండా అధికంగా ధరలను పెంచి పేద మధ్యతరగతి కుటుంబాలను దొచిపెట్టి కార్పొరేట్ శక్తులకు పంచి పెట్టి దేశ ప్రజలపై నేను భారం మొపుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు.

శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిత్యావసర వస్తువుల ధరల పేరుగుదలకు నిరసనగా సిపిఐ హుస్నాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రజలు సిపిఐ కార్యకర్తలతో కలిసి భారీ ధర్నా రాస్తారోకో చేపట్టగా ఈ సందర్భంగా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ధర్నా రాస్తారోకో ముగిసిన అనంతరం ప్రజల మధ్య కార్యకర్తలను ఉద్దేశించి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ఎన్నికల ముందు దేశ ప్రజలకు హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చిన దేశ



ప్రధాని నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఓ వైపు కార్పొరేట్ సంస్థలు తీసుకున్న లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ, దేశానికి అన్నం పెట్టే రైతులపై ఉక్కుపాదం మోపుతు ప్రజల జెబులు చిల్లు చేసే జిఎస్టిని తెచ్చి పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర ధరలను పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తోందని బిజెపి పాలకుల విధానాలపై గడిపె మల్లేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు సరిపడ నిలువ ఉన్నప్పటికీ కృత్రిమ కొరతను సృష్టించి బడా వ్యాపారులు అధిక ధరలను పెంచుతున్నారని గడిపె మల్లేశ్ ఆరోపించారు. నిత్యావసర వస్తువల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, తెలంగాణలో కృత్రిమ కొరతాను సృష్టిచి నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పసిగట్టి అధిక ధరలకు అమ్మకం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళనలు ఉదృతం చేస్తామని గడిపె మల్లేశ్ అన్నారు.

ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, సిపిఐ మండల నాయకులు పొదిల కుమారస్వామి, పిట్టల ప్రసాద్,ఎండి అక్బర్, అయిలేని మల్లారెడ్డి, మౌటం బాలయ్య, చెప్యాల సమ్మయ్య, బింగి సమ్మయ్య, పొదిల కనకస్వామి, వంగపెల్లి వెంకటయ్య, కాల్వల ఎల్లయ్య,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు జంగ విజయ,దొంతరవేని రాజవ్వ,మేకల విజయ, దొంతరవేని రజిత, ఇల్లందుల సత్యవతి, దొంతరబొయిన అనిత,ముక్కేర వెంకటలక్ష్మి,మర్యాల సులోచన,అందేభవాని,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై దృష్టి సారించిన మాచర్ల అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి రెండు రోజుల్లో కనిపిస్తున్న మార్పు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల సెప్టెంబర్ 27.

మాచర్ల పట్టణాన్ని ఎన్నో ఏళ్ళుగా ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తుంది. అధికారులు దానిపై దృష్టి సారించినా తాత్కలికంగా మెరుగుపడి కొంత కాలానికి యధాస్థానానికి చేరుకుంటుంది. ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం చిరువ్యాపారులు, ఆటోలు, రహదారులపై వాహనాలు నిలిపేవారు కారణం అవుతున్నారు. పట్టణానికి కొత్తగా వచ్చిన ఎస్.ఐ సంధ్యారాణి గత 4 రోజులుగా ట్రాఫిక్ పై దృష్టి సారించటంతో అంబెద్కర్ పార్క్ సెంటర్లో రహదారులు విశాలంగా కనిపిస్తున్నాయి. అంబేద్కర్ పార్క్ సెంటర్ చుట్టూ చిరువ్యాపారులు రహదారుల పైకి వచ్చి వ్యాపారం చేస్తుండటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిడ్ సమస్య తలెత్తుతుంది. గతంలో పని చేసిన అధికారులు చిరువ్యాపారులను పిలిచి వారికి మార్జిన్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం కల్పించవద్దని హెచ్చరించినా చిరు వ్యాపారులు కొద్ది



రోజుల్లోనే ఆ మాటలు గాలికి వదిలేసి యధా పరిస్థితికి తీసుకోచ్చేవారు. పట్టణంలో ప్రధాన కూడలి అంబేద్కర్ పార్క్ సెంటర్ పొరుగు ఊర్ల నుండి వచ్చే ఆటోలు, బస్సులు ఇక్కడ నుండి వేర్వేరు ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులకు బస్ స్టాప్, ఆటో స్టాప్ గా మారింది. దీంతో ట్రాఫిక్ అంతరాయంకు పెద్ద కారణంగా మారింది. ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరగటం, పలువురి ప్రాణాలు పోవటం కూడ జరిగింది. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను మరింత లోతుగా పరిష్కారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.






# దర్శకుడు హరీశ్ శంకర్ పెద్దమనసు

## మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్‌తో 2కోట్లు వాపస్

మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను అందుకోలేక పోయింది ఈ చిత్రం. ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా.. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాల వలన దర్శకుడు హరీశ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ వలన నష్టపోయిన నిర్మాతకు హరీశ్ శంకర్ తన రెమ్యూనరేషన్ నుంచి రూ.2 కోట్లు వెనక్కి ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకుడిగా రూ.10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇందులో నుంచే నిర్మాతకు రూ.2 కోట్లు తిరిగి ఇచ్చినట్లు టాక్. అయితే హరీశ్ శంకర్ చేసిన పనికి రవితేజ అభిమానులతో పాటు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది.



తెలుగు చిత్రసీమలో అనతికాలంలోనే అగ్ర కథానాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది పంజాబీ భామ మీనాక్షి చౌదరి. ప్రస్తుతం ఈ అమ్మడికి చేతినిండా సినిమాలున్నాయి. తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ సరసన ఆమె నటించిన తాజా చిత్రం '%+యా%' ( గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. వెంకట్‌ప్రభు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడుతూ

# పర్సనల్ లైఫ్‌కు దగ్గరి పాత్ర

'విజయ్ వంటి అగ్ర హీరోతో కలిసి నటించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను ఆధునిక భావాలు కలిగిన కాలేజీ అమ్మాయిగా కనిపిస్తా. నా పాత్ర సరదాగా సాగుతుంది. నా వ్యక్తిగత జీవితానికి కూడా రిలేట్ అయ్యే క్యారెక్టర్ ఇది.కథాగమనంలో కూడా నా పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది' అని చెప్పింది. వరుసగా వస్తున్న సినిమా ఆఫర్ల గురించి మాట్లాడుతూ 'గత ఏడాది అంగీకరించిన సినిమాలు ఈ ఏడాది వరుసగా రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి. సినిమాల ఎంపిక విషయంలో స్క్రిప్ట్‌కే తొలి ప్రాధాన్యత. ఆ తర్వాతే నా క్యారెక్టర్ గురించి ఆలోచిస్తా' అని మీనాక్షి చౌదరి పేర్కొంది. తన తదుపరి సినిమాల గురించి చెబుతూ..''మెకానిక్ రాకీ'లో మిడిల్‌క్లాస్ అమ్మాయిగా కనిపిస్తా. 'లక్కీ భాస్కర్'లో తల్లి పాత్రలో నటించా. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న సినిమాలో పోలీస్ పాత్రను పోషిస్తున్నా' అని పేర్కొంది.



# శరవేగంగా గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ షూటింగ్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి అధిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన లుక్ పోస్టర్స్ మంచి స్పందనను రాబట్టుకోగా తాజాగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. అయితే.. ఈసినిమాలో ఇప్పటివరకు హీరోయిన్‌ను ఇంకా ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ కోసం త్రిష(÷సతిబరజీ)ను ఎంపిక చేశారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా పూర్తి చేశారు. త్వరలోనే అజిత్ - త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కించే సన్నివేశాలను షూట్ చేసేలా దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ప్లాన్ చేస్తున్నారు.




# జనక అయితే గనక విడుదల వాయిదా

దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా'జనక అయితే గనక' విడుదల వాయిదా పడింది.. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. అంబాజీపేట మ్యారేజ్ బ్యూరో, ప్రసన్నవదనం వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత సుహాస్ హీరోగా నటించగా సంకీర్తన కథానాయికగా చేసింది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇటీవల విడుదల చేసిన సినిమా ట్రైలర్ మంచి ఆదరణను కూడా దక్కించుకుంది. అయితే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఈక్రమంలో సెప్టెంబర్ 7న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు విడుదల తేదీని కూడా ప్రకటించి ప్రమోషన్ కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఇదిలావుండగా ఏపీ, తెంగాణ రాష్ట్రాల్లో తుఫాన్ వల్ల వరద భీభత్సం జరగడం, చాలామంది చనిపోవడం, ఇండ్లు మునగడం, తదితర సమస్యలు తలెత్తాయి.



# హేమ కమిటీ రిపోర్ట్ గురించి అడక్కండి:హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య

మలయాళ చిత్రపరిశ్రమలో అవకాశాల పేరుతో 'అడ్జెస్ట్‌మెంట్'పై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై తనను ప్రశ్నించవద్దంటూ సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య స్పష్టంచేశారు. తిరువాన్మియూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమెను మీడియా జస్టిస్ హేమ కమిషన్‌పై ప్రశ్నలు సంధించింది. దీనికి ఆండ్రియా జెర్మయ్య సమాధానమిస్తూ, చిత్రపరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై నో కామెంట్స్, ఈ అంశంలో ఎలాంటి ప్రశ్నలు అడగొద్దు' అంటూ కోరారు. నిజానికి ప్రతి అంశంలో ఎంతో బోల్డ్‌గా స్పందించే నటి ఆండ్రియా.. జస్టిస్ హేమ కమిషన్‌పై మాట్లాడేందుకు నిరాకరించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

# 50కోట్ల బడ్జెట్.. 500కోట్ల కలెక్షన్స్

కథలో విషయం ఉంటే చాలు తారల ఇమేజ్‌తో సంబంధం లేకుండా సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని బాలీవుడ్ చిత్రం 'స్త్రీ-2' నిరూపిస్తున్నది. 50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ హారర్ థ్రిల్లర్ కేవలం 20 రోజుల్లోనే 515కోట్ల వసూళ్లను రాబట్టి సంచలనం సృష్టించింది. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రద్ధాకపూర్, రాజ్‌కుమార్ రావు, అభిషేక్ బెనర్జీ ప్రధాన పాత్రల్ని పోషించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమాలోని హారర్ ఎలిమెంట్స్, కథలోని అనూహ్య మలుపులు, తలలేకుండా కేవలం మొండెంతో కనిపించే విలన్ సర్కతా పాత్ర హైలైట్‌గా నిలుస్తున్నది. 'స్త్రీ-2' చిత్రం బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందని, దసరా వరకు లాంగ్న్ ఉంటుందని ఫిల్మ్ ట్రేడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు.

